నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం 18-2-2025 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## ఆరిలోవ కేర్ హాస్పిటల్‌లో రోగి బంధువులు ఆందోళన

### గుండె ఆపరేషన్ ఫేల్ కావడంతో చోడవరంకు చెందిన వ్యక్తిమృతి

### - రోగి మృతి చెందినా, ఐదు లక్షలు డిమాండ్ చేసిన హాస్పిటల్ యాజమాన్యం

ఆరిలోవ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్

ఆరిలోవ చిన గదిలి ప్రాంతంలో ఉన్న లో కేర్ హాస్పిటల్ చోడవరం కు చెందిన బండి శ్రీధర్ (55) ఛాతి నొప్పితో ఆదివారం సాయంత్రం 6.30కు హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు.హార్ట్ ఆపరేషన్ పడుతుంది స్టంట్ వెయ్యాలని చెప్పి హాస్పిటల్ డాక్టర్ 60 వేలు బిల్లు కట్టించుకున్నారు. రాత్రి 1గంటకు ఐసీయూ లోకి వెళ్లి చూస్తే పేసెంట్ మరణించాడని పేసెంట్ కొడుకు చూసి డాక్టర్స్ కు చెప్పే వరకు చనిపోయినట్లు నిర్ధారణ చెయ్యలేదని బంధువులు ఆరోపించారు. చనిపోయిన బాడీని అడిగితే 5 లక్షల కట్టమని లేనిపక్షంలో బాడీనివ్వడం మిగతా 2లో

# పరిశ్రమల్లో భద్రతపై కఠిన చర్యలు

### ప్రమాదాల నివారణకు పరిశ్రమల్లో తనిఖీలు : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్




జిల్లాలోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలును కఠినంగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. పారిశ్రామిక యూనిట్లలో రసాయన ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమి వ్వాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా సంక్షోభ నిర్వహణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అమోనియా, క్లోరిన్, ఎల్పీజీ, బ్యుటెన్ వంటి మండే స్వభావం ఉన్న వాయువులను పెద్ద పరిమాణంలో వినియోగించే పరిశ్రమల్లో కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలు ఉండాలన్నారు. తరచూ మాక్ డ్రిల్ నిర్వహించాలని, విష వాయువులు వెలువడే పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన తనిఖీల నివేదిక ఆధారంగా అన్ని పరిశ్రమలు మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా సంక్షోభ నిర్వహణ కమిటీ జిల్లా స్థాయిలో సమర్థవంతమైన విపత్తు నిర్వహణ అలాగే సంక్షోభ ప్రతిస్పందనకు పూర్తి బాధ్యత వహిస్తుందని చెప్పారు. ప్రణాళిక విభాగం, సెర్చ్, రెస్క్యూ యూనిట్, ఉపశమనం, పునరావాసం, కమ్యూనికేషన్, రవాణా, లాజిస్టిక్, చివరిగా అత్యవసర సమయంలో అన్ని వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయడం, ఆసుపత్రిలో మందులు, సిబ్బంది, అంబులెన్స్ అవసరమైన ఇతర సదుపాయాలు ఉండాలనే అంశాలపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ పరిశ్రమల యాజమాన్యాలకు భద్రతా ప్రమాణాలపై పలు సూచనలు చేశారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాంబాబు, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి మోహనరావు, జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి కే.చెన్నకేశవరావు, సివిల్ డిఫెన్స్ ఆఫీసర్ కే. పద్మలత, డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ జె.సర్కార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి కరుణశ్రీ, విపత్తుల నిర్వహణ డిపిఎం పి.రాము, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వరరావు, డిఎంహెచ్ఓ బాలకృష్ణ, ఇంకా రెడ్డిస్ లాబొరేటరీస్, యునైటెడ్ బ్రేవరేస్, నాగార్జున అగ్రికెమ్, అరబిందో ఫార్మా, ఆంధ్రా ఆర్గానిక్, స్మార్ట్ కెమ్ టెక్నాలజీ, విశాఖ డెయిరీ, సరాఖ లాబ్ తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

## సీఎం సహాయనిధి కింద మంజూరు చేయించడం..

# కమీషన్లంటూ బుక్కేయడం..!

### బాధితుడికి వచ్చే సోమ్ములో కమీషన్‌లా? -అనకాపల్లి పట్టణంలో దండుడు బ్యాచ్! -సోమ్ము చేసుకుంటున్న కక్కుర్తి నేతలు

రవికుమార్
(అనకాపల్లి ప్రత్యేక ప్రతినిధి)



అత్యవసర పరిస్థితుల్లో పేదవారు ఆసుపత్రుల్లో ఖర్చు చేసిన నిధులను తిరిగి సీఎం సహాయ నిధి నుంచి వచ్చే విధంగా చేస్తాం... మాకేంటి అంటూ కొందరు కక్కుర్తి నాయకులు తయారయ్యారు. అనకాపల్లి పట్టణంలో సీఎం సహాయం నిధి చెక్కులు పంపిణీ చేయడం.. పంపిణీచేసిన తరువాత ఆ పేదోళ్ల నుంచి కమీషన్లు దండుకోవడం పరిపాటిగా మారిపోయింది. ఆపదలో వున్నా. మేము వదలేది లేదనే రీతిలో కొందరు వ్యవహరిస్తున్నారు. ఇటీవల కుటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో ఆసుపత్రి చికిత్సలకు అవసరమైన ఖర్చులు పెట్టిన పేదవారికి ఆర్థిక సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయాలని అంటూ కొందరు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు కుటమి ముఖ్య నాయకులు సిఫార్సు లేఖలు రాయిగా అలాంటి లేఖలపై సీఎం కార్యాలయంలో అధికారులు విచారణ నిర్వహించి అవసరమైన నిధులను బాధితులకు సిఫార్సు లేఖలు రాసిన వారి ద్వారా చెక్కు రూపంలో అందిస్తూ ఉంటారు. వీటిని బాధితులకు అందించేటప్పుడు నాయకులు ఆర్భాటంగా సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు వారి కుటుంబాలకు అందిస్తు న్నామని అంటూ ప్రకటించి ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తర్వాత వెనక నుండి బాధితుల నుండి కమిషన్ దండుకుంటున్న వ్యవహారం అనకాపల్లిలో వెలుగు చూసింది. ఇటీవల పట్టణంలో ఒక వ్యక్తికి ఆరోగ్యం బాగో లేకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స కొరకు ఖర్చయిన నగదును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయాలని లేఖ రాశారు .ఈ లేఖ ఆధారంగా సీఎం కార్యాలయం నుండి బాధితులకి నష్టపరిహారాన్ని చెక్కు రూపంలో అందించారు. అందరి ముందు అందజేసిన చెక్కు వారి బ్యాంకు అకౌంట్లో పడిన తర్వాత సిఫార్సు చేసిన వారి తాలూకా మనుషులు సీఎం సహాయనిధి రావాలంటే అనేక ఖర్చులు ఉంటాయని వీటి కోసం కొంత నగదును చెల్లించాలని తిరిగి ఇవ్వాలని బాధితులను డిమాండ్ చేశారు. అయితే ఏకంగా రూ.లక్షకు రూ.30 వేలు కమీషన్ కావాలని బహిరంగంగానే బాధితులను అడగడంతో విధిలేని పరిస్థితుల్లో... కొందరు బాధితులు వారికి వచ్చిన సహాయ నిధి సొమ్ములో నుంచి కమీషన్ల రూపంలో కొంత సొమ్మును తమకు సహాయం చేసిన వారికి అందించారు. అయితే ఈ విషయం బయటపడడంతో తమ పరువు పోయిందని తెలుసుకున్న ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేసిన నేత తాలూకా వ్యక్తులు తిరిగి బాధితులకి తాము తీసుకున్న కమీషన్ మొత్తాన్ని చెల్లిస్తామని అంటున్నారు. అత్యంత పేదవారు ఇబ్బందులు పడుతున్న వారిని దృష్టిలో పెట్టుకుని అనారోగ్యం కొరకు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టిన బాధితులకు భరోసాగా నిలవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధిని ఉపయోగించాల్సిన రీతిలో ఉపయోగిస్తే పేద ప్రజలకు మంచి జరుగుతుంది. కానీ అనకాపల్లి పట్టణంలో మాత్రం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదలు, బాధితులకు అందిస్తున్న సొమ్ములో కక్కుర్తి పడుతున్న నాయకులకు తీరుపై ప్రజల మండిపడుతున్నారు. లేని అధికారాన్ని అందించిన తాను సద్వినియోగం చేసుకోలేక పేద ప్రజల దగ్గర అందులోని ఆసుపత్రిపాలై చికిత్సకు డబ్బులు ఖర్చుపెట్టిన పేదల నుండి డబ్బులు దండుకుంటున్న తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నీకు నష్ట పరిహారం ఇచ్చాం .మాకేంటి అనే రీతిలో వ్యవహరిస్తున్న చోటా నాయకుల తీరుపై ప్రజల ఆశ్చర్యమే మిగతా 2లో

## పదేపదే వచ్చే ఫిర్యాదులపై

# లోతైన విశ్లేషణ అవసరం

### పీజీఆర్ఎస్ పెండింగ్ ఫిర్యాదులపై సమీక్షించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్

ఒకే సమస్యపై ప్రజల నుంచి పదేపదే వచ్చే వినతులపై లోతైన విశ్లేషణ అవసరమని, తగిన విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వస్తున్న ఫిర్యాదులు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. అధికారులకు పలు అంశాలపై అనుసరించాల్సిన విధానంపై దిశానిర్దేశం చేశారు. అధికారులందరూ పీజీఆర్ఎస్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల నుంచి వచ్చే అర్జీలపై సత్వరమే స్పందించాలని సూచించారు. ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డ తర్వాత వాటి పరిష్కారం కోసం అధికారుల వద్దకు వస్తారని, అలా వచ్చే వారికి సాంత్వన చేకూర్చే విధంగా అధికారులు నడుచుకోవాలని, వారి సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపించి భరోసా కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పదేపదే ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పించుకోవటం ఏమాత్రం శ్రేయస్కరం కాదని, అధికారులే తమ సమస్య తీరుస్తారనే నమ్మకంతో వారంతా మనవద్దకు వస్తారని, కావున త్వరితగతిన స్పందించి వారిని సంతృప్తపరచాలని హితవు పలికారు.

**అర్జీదారులతో తప్పనిసరిగా ఫోన్ చేసి మాట్లాడాలి**

ఫిర్యాదు చేసే అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా ఫోన్ చేసి మాట్లాడాలని, వారి సమస్య పూర్వాపరాలను తెలుసుకొని వాటికి సరైన పరిష్కారం చూపాలని చెప్పారు. సమస్య క్లిష్టమైనది అయితే క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదు రీ- ఓపెన్ కావడానికి వీలులేదని, ఒక వేళ అలా జరిగితే సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పీజీఆర్ఎస్ నోడల్ మిగతా 2లో

## విశాఖకు చేరుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బ్యాలెట్ పత్రాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానంలో ఈ నెల 27వ తేదీన జరగనున్న ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలు జిల్లాకు చేరుకున్నాయి. ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు, పోటీ చేసే అభ్యర్థుల ఫోటోలు, ఇతర వివరాలతో కూడిన నివేదికలను స్థానిక అధికారులు ఇప్పటికే పింపించారు. ఆ మేరకు సంబంధిత బ్యాలెట్ పత్రాలను కర్నూలులో ప్రింటింగ్ చేశారు. అక్కడి నుంచి వాటిని ప్రత్యేక వాహనంలో మిగతా 2లో

# అప్పన్న ఆలయ లీకేజీ నివారణ ప్రాజెక్టుకు శ్రీకారం

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్

సింహాచలం ఆలయంపైనున్న లీకేజీల నివారించేందుకు రూపకల్పన చేసిన ప్రాజెక్టుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం పూజ కార్యక్రమాన్ని నిర్వహించి శ్రీకారం చుట్టారు. పుణేకు చెందిన లార్డ్ వెంకటేశ్వర చారిటబుల్ అండ్ రెలిజియస్ ట్రస్ట్ రూ. 4 కోట్లకు పైగా సొంత నిధులతో చేపడుతున్న ఈ ప్రాజెక్టును 9 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సున్నం, అరబిక్ చెట్ల నుంచి సహజ సిద్ధంగా తీసిన జిగురు, బెల్లం, జనప నార, బెండ కాయ, మినపపప్పు తదితరాలతో తయారు చేసిన మిశ్రమాన్ని వాడి ఎలాంటి లీకులు లేకుండా చేస్తారు. ఆలయ కట్టడంపై దుష్ప్రభావం లేకుండా మొత్తం 24 వేల చదరపు అడుగుల పైకప్పుపై ఉన్న లీకులను అరికడతారు. ఆలయ బేడా మండపం నాలుగు వైపుల కలిపి 10,817 చదరపు అడుగులు, ఆస్థాన మండపం, కళ్యాణ మండపం, పాకశాల కలిపి మిగతా విస్తీర్ణంలో ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవగాహన ఒప్పందం చేసుకున్న వారం రోజుల్లోనే పనులకు శ్రీకారం చుట్టడమనేది ట్రస్ట్ చిత్తశుద్ధి తెలియజేస్తుందని తెలిపారు. అనేక ఏళ్ల క్రితం నిర్మించిన కట్టడం కావడంతో వర్షాలు వచ్చినప్పుడు ఆలయం కారుతుందని చెప్పారు. ధార్మిక కార్యక్రమాలలో భాగంగా ట్రస్ట్ ఇప్పటికే తిరుమల, శ్రీనివాస మంగాపురం, శ్రీకాళహస్తిలలో ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. పనులు పూర్తయిన అనంతరం మిగతా 2లో

## అతివలకు అండగా

# సఖి వన్ స్టాప్ సెంటర్

### సఖి వన్ స్టాప్ సెంటర్ సందర్శించిన అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా -బాధిత మహిళలు సహాయం పొందేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 181



అనకాపల్లి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:

అతివలకు అండగా "సఖి వన్ స్టాప్ సెంటర్" ఉంటుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. అనకాపల్లి పట్టణంలో ఎన్టీఆర్ ఆసుపత్రి సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మిగతా 2లో

## భోగాపురం పోలీసు స్టేషను

# ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైం, ఫిబ్రవరి17, మేజర్‌న్యూస్



జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం భోగాపురం పోలీసు స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించి, స్టేషను పరిసరాలు, గదులు, లాకప్ సెల్స్, ప్రాపర్టీ రూం పరిశీలించి, స్టేషను రికార్డులను, సిడి ఫైల్స్ ను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ జిల్లాలో మహిళలపై జరుగుతన్న దాడులు గతంలో కంటే 8శాతం తగ్గాయని, మహిళలు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. డయల్ 100/112కు వచ్చే ఫిర్యాదులపై సంఘటనా స్థలంకు వెంటనే చేరుకొని, పరిస్థితులను చక్కదిద్దాలని ఆదేశించామన్నారు. 26వ నంబరు జాతీయ రహదారిపై పోలీసుశాఖ చేపట్టిన చర్యల ఫలితంగా 16శాతం ప్రమాదాలను గతంలో కంటే తగ్గించగలిగామన్నారు. అదే విధంగా 16వ నంబరు జాతీయ రహదారిపై కూడా రహదారి ప్రమాదాలను తగ్గించేందుకుగాను ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతాలను, బ్లాక్ స్పాట్స్ను స్వయంగా సందర్శించి, ప్రమాదాలకు కారణాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నా మన్నారు. జాతీయ రహదారిపై వాహనాలు పార్కింగు లేకుండా హైవే పెట్రోలింగు వాహన సిబ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జాతీయ రహదారిపై వాహనాలను పార్కింగు చేయాలని అనుకుంటే వారికి కేటాయించిన స్థలాల్లోను లేదా రహదారికి పూర్తిగా ప్రక్కన పార్కింగు చేసే విధంగా చూడాలని అధికారులను మిగతా 2లో

# హెూటళ్లకు స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్

### పర్యావరణ హితంగా, పర్యాటకులను ఆకర్షించేలా నడపాలి : జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్ :



పర్యావరణ హితంగా, పర్యాటకులను ఆకర్షించేలా నడిపే హెూటళ్లకు ప్రభుత్వం గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇస్తుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. అందుకోసం ఘన వ్యర్థాల నిర్వహణ, మానవ వ్యర్థాల నిర్వహణ , మురుగు నీటి నిర్వహణ ల ఆధారంగా మూడు విధాలుగా మార్కు లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం కలక్టరేట్ సమావేశ మందిరం లో హెూటల్ యజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి లో , డివిజన్ స్థాయి లో సబ్ కమిటీ లు హెూటల్స్ ను తనిఖీ చేసి రేటింగ్ కోసం సిఫార్సు చేయడం జరుగుఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఈ రేటింగ్ ను హెూటళ్ళు ఆన్లైన్ లో అప్లోడ్ చేసుకోవచ్చునని, అందువలన ఆయా హెూటళ్ళ ర్యాంకింగ్ బుక్ చేసుకునే వారికీ తెలుస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ ర్యాంకింగ్ ఉన్న హెూటల్స్ ను ప్రభుత్వమే వెబ్సైటు నందు పెట్టి ప్రోత్సహిస్తుందని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా హెూటళ్ళు ఉంటె వారి వాణిజ్య ప్రయోజనాలు మెరుగుపడతాయని అన్నారు. హెూటళ్ళు నిర్వహణ ఎకో ఫ్రెండ్లీ గా ఉండాలని, వారి సిబ్బందికి శిక్షణలు ఇవ్వడంతో పాటు, హెూటల్ మిగతా 2లో

# కమీషన్లంటూ బుక్కేయడం..!

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజల పాలిట వరంగా మారిన సీఎం సహాయనిధి అనకాపల్లి పట్టణంలో మాత్రం ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేసిన లేఖల ఆధారంగా కమిషన్లు దండుకుంటున్న వారికి బాగా ఉపయోగపడుతుంది. ఆ పన్నులను ఆదుకోవాల్సిన ప్రజాప్రతినిధులు, ఓటమి ముఖ్య నేతలు సీఎం సహాయనిది అందించినట్టే అందించి ముడుపులు తీసుకుంటున్న విషయంపై సీఎం కార్యాలయం కూడా ఫిర్యాదులు వెళుతున్నాయి .అయినప్పటికిని అక్కడ కూడా చర్యలు చేపట్టకపోవడంతో దీనిపై ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో పేదవారు ఆసుపత్రి పాలై డబ్బుకు ఇబ్బంది పడుతున్న సమయంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వాలని అంటూ లేఖలు రాస్తూ ఉంటారు. అయితే బాధితుల కు అందిన తర్వాత వారి నుండే కక్కుర్తి డబ్బులు కక్కుర్తి పడుతున్న వ్యక్తుల తీరు పై తగిన విచారణ నిర్వహించి వారు వసూలు చేసిన సొమ్మును తిరిగి భాధితులకే ఇప్పించాలని అంటూ పలు ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా బాధితులకు అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ నుండి బాధ్యతలు దగ్గరే కక్కుర్తి కమిషన్లు వసూలు చేయడం మానుకునే విధంగా చూడాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అప్పన్న ఆలయ లీకేజీ నివారణ ప్రాజెక్టుకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలను సింహాచలం దేవస్థానానికి ఆహ్వానిస్తామని పేర్కొన్నారు.

### ఖాళీ స్థలాలకూ పరిష్కారం చూపిస్తాం

పంచ గ్రామాల్లోని 12,149 కట్టడాలను మొదటి దశలో క్రమబద్దీకరించిన తర్వాత ఖాళీ స్థలాలు, రైతుల పొలాలకు కూడా పరిష్కారం చూపిస్తామని గంటా హామీ ఇచ్చారు. అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యకు సాధ్యమైనంత త్వరగా ముగింపు పలకాలని ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన చెప్పారు. ప్రత్యామ్నాయ భూమిని ఇచ్చి దేవస్థానానికి నష్టం వాటిల్లకుండా చూస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల నుంచి పంచ గ్రామాల భూ సమస్య హామీ అంశం లేకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని వెల్లడించారు. అడవివరం బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో స్థలాలు కోల్పోయిన వారికి ఇచ్చిన టీడీఆర్ ల మార్కెట్ ధర పెంపు, సేల్ పర్మిషన్ ల గురించి మున్సిపల్ మంత్రితో చర్చిస్తానని తెలిపారు. ప్రహ్లాద కళ్యాణ మండపాన్ని తిరిగి దేవస్థానం అధీనంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం గంటా శ్రీనివాసరావు – స్వామి వారి దర్శనం చేసుకున్నారు. కార్పొరేటర్ పి.వి.నరసింహం, టీడీపీ వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు గుసిడి శంకర్రావు, బంటుపిల్లి మహేష్, సిరిపురపు సురేష్, రాజనాల సత్యారావు, గుసిడి బాబు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం పోలీసు స్టేషను..

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ఎస్పీ ఆదేశించారు. అనంతరం, పోలీసు స్టేషను రికార్డులను, మిస్సింగు, హిట్ అండ్ రన్, సైబరు నేరాలకు సంబంధించిన సిడి ఫైల్స్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరిశీలించి, అధికారులను దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, భోగాపురం ఇన్స్పెక్టర్ ఎం.వి.ప్రభాకరరావు, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్బి సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, భోగాపురం ఎస్సైలు పి.పాపారావు, సూర్యకుమారి ,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెూటళ్లకు స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్

(మొదటి పేజీ తరువాయి)

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం, పచ్చదనాన్ని పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ నెలాఖరు లోపు మరో సారి హెూటల్ యజమానులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, తర్వాత కమిటీ ల సందర్శన అనంతరం ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం లో జిల్లా పర్యాటక అధికారి కుమార స్వామి, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఈ కవిత, డి.పి.ఓ వెంకటేశ్వర రావు, పలు హెూటళ్ళ యజమానులు, ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా హెూటల్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస రావు, బాబు రావు కలెక్టర్ ను పుష్ప గుచ్ఛం తో సత్కరించారు.

## విశాఖకు చేరుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బ్యాలెట్ పత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్టణం కలెక్టరేట్ కు సోమవారం తీసుకొచ్చారు. పది శాతం రిజర్వ్ తో కలిపి, జిల్లాలోని పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్యకు సరిపడా సంబంధిత పత్రాలను స్థానిక అధికారులు సేకరించి భద్రపరిచారు. ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ ఈ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం సంబంధిత వాహనానికి పోలీసులు, ఇతర లైజనింగ్ అధికారుల సమక్షంలో సీలు వేసి ఉత్తరాంధ్ర జిల్లాలకు పంపించేశారు..

## అతివలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైంగిక వేధింపులు, గృహ హింస, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, మహిళల అక్రమ రవాణా, సోషల్ వెబ్సైట్ల ద్వారా జరిపే నేరాలు, ఇంటి నుంచి గెంటేయడం, పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం తదితర ఫిర్యాదులపై మహిళలు నిర్భయంగా 181కు కాల్ చెయ్యవచ్చుననని తెలిపారు. ఫిర్యాదు తీవ్రతను బట్టి సఖీ కేంద్రంలో సైకో సోషల్ కౌన్సెలింగ్, లీగల్ కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరం అయితే పోలీసుల సహాయం కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. అతివల సమస్యల సత్వర పరిష్కారానికి, రక్షణ కల్పించేందుకు "సఖి వన్ స్టాప్ సెంటర్" ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఇందులో పోలీసు, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ విభాగాలకు చెందిన సిబ్బంది ఉంటారన్నారు. మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించవచ్చునన్నారు. మహిళల ఒంటరిగా ఉండి ఆశ్రయం కావలసి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సంప్రదిస్తే తక్షణం "సఖి వన్ స్టాప్ సెంటర్" లో ఆశ్రయం కల్పిస్తారన్నారు. 5 నుంచి 10 రోజుల వరకు ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు లోపు, 18 సంవత్సరాలు దాటిన వారు ఎవరైనా సంప్రదించవచ్చునన్నారు. వారికి ఐదు నుండి పది రోజులు పాటు ఆశ్రయం కల్పించడంతోపాటు భోజనం ఇతర వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందు ఏర్పాటు చేసిన గదులు, వంటగది, కౌన్సిలింగ్ రూమ్, మెడికల్ చెకప్ రూమ్, స్టాఫ్ రూమ్ లను ఈ సందర్భంగా ఎస్పీ తనిఖీ చేశారు. రికార్డు లను పరిశీలించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. సహాయం కోసం వచ్చిన బాధిత మహిళల సమస్యలు పరిష్కరిస్తున్న విధానం గురించి సిబ్బందిని ప్రశ్నించారు. "సఖి వన్ స్టాప్ సెంటర్" గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బాధిత మహిళల ఆశ్రయం కోసం, వారి సమస్య పరిస్కారం కోసం "సఖి వన్ స్టాప్ సెంటర్" ఆశ్రయించినప్పుడు వారి సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు వ్యవహరించవలసిన విధివిధానాల గురించి సిబ్బందికి పలు సూచనలు చేసినారు. సహృదయ భావనతో వ్యవహరిస్తూ బాధిత మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరానికి కృషిచెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ కృష్ణ చైతన్య, అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సైలు యమునా, ఈశ్వరరావు,"సఖి వన్ స్టాప్ సెంటర్" అడ్మినిస్ట్రేటర్ ఎం.వి.మంజులవాణి, నోడల్ ఆఫీసర్ ఎల్.సుజాత, సూపరింటెండెంట్ పద్మ కళ, సీనియర్ అసిస్టెంట్ మోహిణుద్దీన్, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదేపదే వచ్చే ఫిర్యాదులపై ..

(మొదటి పేజీ తరువాయి)

అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పదేపదే ఎలాంటి సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయి... ఎందుకు వస్తున్నాయి అనే కోణంలో అధికారులు విశ్లేషించుకోవాలని, తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఒక శాఖకు వచ్చిన ఫిర్యాదు మరొక శాఖకు చెందినైతే చాలా మంది రిఫర్ చేసి ఊరుకుంటున్నారని, అలా కాకుండా అర్జీదారుతో నేరుగా మాట్లాడి సమస్య ఏ శాఖ పరిధిలోదో తెలియజేసి సహకారం అందించాలని సూచించారు.

### 18 నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు

సమావేశంలో భాగంగా ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించేందుకు ప్రణాళికలు చేసుకున్నామని, సచివాలయాల కోఆర్డినేటర్ ఉషారాణి తెలుపగా.. పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, స్నేహపూర్వక వాతావరణంలో సేవలందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే జిల్లాలోని అధికారులంతా హౌస్ టు – హౌస్ టు సర్వేలో భాగంగా జియో ట్యాగింగ్ చేయించుకోవాలని సూచించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళికలో భాగంగా అన్ని విభాగాల అధికారులు ఆయా నియోజకవర్గానికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. పది పాయింట్ల ఆధారంగా సరైన నివేదికలు తయారు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ప్రత్యేక ఉప కలెక్టర్లు శేషశైలజ, సీతారామారావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ కేర్ హాస్పిటల్‌లో రోగి బంధువులు ఆందోళన




(మొదటి పేజీ తరువాయి)

కుదరదని హాస్పిటల్ యాజమాన్యం కుటుంబ సభ్యులు కు చెప్పడంతో హాస్పిటల్ ఎదుట బంధువులు సోమవారం ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు నేతృత్వంలో పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలతో మాట్లాడి



సమస్యను తెలుసుకొని, హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కొంతమేర సొమ్ము కట్టించి బాడీని బంధువులకు అప్పగించారు. కేర్ యాజమాన్యం మాట్లాడుతూ కావాలనే మా హాస్పిటల్ పరువు తీసేందుకు, బంధువులు కొంతమంది కావాలని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేశారని వాపోయారు.

# మాదక ద్రవ్యాలతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు బాడంగి ఎస్ ఐ జె తారకేశ్వరరావు

బాడంగి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

మత్తు, మాదక ద్రవ్యాలకు యువత, విద్యార్థులు దూరం కావాలని బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు అన్నారు ఆదివారం రాత్రి మండలంలోని ముగడ గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం ను నిర్వహించారు ఆ గ్రామ సచివాలయంలో పల్లెనిద్ర చేశారు ఈ సందర్భంగా ఆయన ఎస్ ఐ జె తారకేశ్వర తో కలిసి ఆ గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులతో గ్రామ సభను నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ నారాయణరావు మాట్లాడుతూ ప్రజలంతా మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని ఆయన అన్నారు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాల పట్ల వారికి అవగాహన కల్పించారు మాదక ద్రవ్యాలకు ఏవిధంగా ఎక్కువుగా యువతఅలవాటు పడుతున్నది, అలవాట్ల నుండి మాదక ద్రవ్యాలకు బానిసలుగా ఏవిధంగా మారుతున్నది, అవసరాలకు డబ్బులు అందక నేరాలకు పాల్పడుతూ క్రిమినల్ కేసుల్లో ఏవిధంగా నిందితులుగా మారుతున్నది యువతకు, విద్యార్థులకు, ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆయన వివరించారుఅదే విధంగా మత్తు, మాదక ద్రవ్యాలకు





అలవాటుపడిన యువతను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే, వారిని మాదక ద్రవ్యాల దురలవాట్ల నుండి దూరం చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, వాటి నుండి బయట పడేందుకుఅవలంభించాల్సిన విధానాలను వివరించారు మత్తు, మాదక ద్రవ్యాలు కలిగివున్నా, రవాణకు పాల్పడినా, విక్రయించినా, కంజ్యూమ్ చేసినా, పండించినా, దళారులుగా వ్యవహరించినా చట్టరీత్యా తీవ్రమైన నేరంగానే పరిగణి స్తామన్నారు. ఈ తరహా నేరాలకు విధించే శిక్షలు కూడా చాలా కఠినంగా ఉంటాయన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలని, వాటికి దూరంగా ఉండాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు మహిళలు భద్రతకు కఠినమైన చట్టాలు ఉన్నాయని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే జైలులోనే మీ జీవితం గడపాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు బాడంగి ఎస్ ఐ జె తారకేశ్వరరావు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఫోన్లకు మోసపోవద్దని వారి మాయ మాటలతో మిమ్మల్ని ఓటిపి అడుగుతారని ఎటువంటి వివరాలను కూడా వారికి తెలియ పరచవద్దని సైబర్ నేరాలపైన రోడ్డు భద్రతా చర్యలు పైనా ఆయన అవగాహన కల్పించారు.

# అంగన్వాడీల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం వద్దు

### సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు ధర్నా

### పరిష్కరిస్తామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తిన అంగన్వాడీలు

కొత్తూరు ఫిబ్రవరి 17(మేజర్ న్యూస్) :

అంగన్వాడీ వర్కర్స్ , హెల్పర్లు ప్రమోషన్ లలో రాజకీయ జోక్యం తగదని, దీనివలన అర్హులకు అన్యాయం జరుగు తుందని ఏ పి అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్, కొత్తూరు ప్రాజక్ట్ అధ్యక్షు కార్యదర్సులు , యస్ అనూరాధ ,కెవి హేమలత తీవ్ర స్థాయి లో విమర్శించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం స్థానిక ఐసిడియస్ ప్రాజక్ట్ ఎదుటఅంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా అధ్యక్షకార్యదర్సులు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి పాద యాత్ర లో అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి అధికారం లోనికి వచ్చిన వెంటనే హామీలు అమలు చేయకుండా మోసం చేశారని , సమస్యలు పరిష్కారం చేయకపోవడం తో రాష్ట్ర వ్యాప్తంగా 42 రోజులు సమ్మె చేసినా సమస్య లు పరిష్కరిం చకుండా, అంగన్వాడీ ల సుధీర్ఘ పోరాటం తర్వాత జులై నెల లో




వేతనాలు పెంచుతామని,అదే విధంగా అదనంగా మరో పద కొండు సమస్యలు పరిష్కరిస్తామని, ప్రభుత్వం నియమించిన కమిటీ కి, యూనియన్ నాయకులకు మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం మినిట్స్ లో పేర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గత ఒప్పందం ప్రకారం మినిట్స్ లో పేర్కొన్న సమస్యలు పరిష్కరించాలని మంత్రులు నుండి ముఖ్యమంత్రి వరకు విజ్ఞప్తి చేసినా ఒక్క సమస్య పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని వారు ఆరోపించారు. 2019 నుండి నేటి వరకు అంగన్వాడీ లు జీతాలు పెంచలేదని వారన్నారు. గ్రాడ్యూటీ కి అంగన్వాడీ లు అర్హులే నని 2022లోసుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలుకు చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొని నేటివరకు అమలు చేయడం లేదన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నా మంటున్న ప్రభుత్వం ఏడు వేలు గౌరవ వేతనం తీసుకొంటున్న హెల్పర్లు, మినీలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు.గత కొంత కాలం నుండి కేంద్రాలకు చీలించాల్సిన బకాయలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పీఓ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సిర్ల ప్రసాదరావు, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## విశాఖ ఇస్కాన్ దేవాలయంలో గీతా పారాయణం చేస్తున్న బొబ్బిలి వాసులు

### ఆకట్టుకున్న గీతా పారాయణం



బొబ్బిలి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

విశాఖపట్నం బోయాపాలెం లో సోమవారం ఇస్కాన్ దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా గీతా పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పూల్ బాగ్ గీతా పారాయణం బృందం పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి ఒంటి గంట వరకు జరిగింది. ఈ సందర్భంగా పెంట స్వామినాయుడు మాట్లాడుతూ సంపూర్ణ భగవద్గీత పారాయణం చేసే అవకాశం దొరికింది అని తెలిపారు.ఈయనతో పాటు అల్లు స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



బాడంగి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు నిర్దేశించిన లక్ష్యాలను నాణ్యతలో రాజీ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏపీఓ విజయలక్ష్మి టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బందితో కలిసి ఉపాధి హామీ పనులు త్వరితగతిగా నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలని అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ అర్హులైన వేతనదారులందరికీ పూర్తిస్థాయిలో పని కల్పించి ముందుగా కొలతలు కొలిచి ఒక రోజుకు 300 రూపాయలు వేతనం ఒక్కొక్కరికి వచ్చే విధంగా పని కల్పించాలని ఆయన అన్నారు మండలంలోని 25 పంచాయతీలకు 22 సోక్ పిట్లు లెక్కకొచ్చాయని వాటి గ్రౌండింగ్ 100% పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు అదేవిధంగా మిగిలిన క్యాటల్ షెడ్ లు రెండు రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేయాలని అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా ఉపాధి హామీ పనులు చేస్తున్నటువంటి వేతన దారులకు అన్ని సౌకర్యాలు ఉండేటట్లు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.

## త్రాగు నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



బొబ్బిలి, ఫిబ్రవరి 17: మేజర్ న్యూస:

పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సోమవారం కమిషనర్ క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో బలిజిపేట రోడ్డు, చర్చ్ సెంటర్ , చాకలి వీధి, నంబియార్ వేణు మిల్లు వెనుక రోడ్డు మరియు రాజనగర్ కాలనీ ఏరియాలలో పర్యటించారు.ఈ మేరకు బలిజిపేట రోడ్డులో కుళాయిలు వస్తున్నప్పుడు నీరు వృధాగా పోవుటను గమనించి టాప్ హెడ్లు ఏర్పాటు చేసుకుని నీటిని వృధా చేయరాదని తెలియజేశారు. రానున్న వేసవి దృష్ట్యా స్టైల్ బజార్ జంక్షన్లో జరుగుతున్న పైప్ లైన్ లీకులను అరికట్టే పనులను పరిశీలించి అసిస్టెంట్ ఇంజనీర్ వారికి సూచనలు జారీ చేశారు. వివిధ పాఠశాలల వద్ద శానిటేషన్ సక్రమంగా లేనందున మరియు పాఠశాలల ముందు ఉన్న గార్బేజ్ వలనరబుల్ పాయింట్లు వెంటనే క్లియర్ చేయించాలని ఆదేశించారు. పాఠశాలల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాలని ఆదేశించారు.

## మా ఊరి ప్రేమ కద సాంఘిక నాటకానికి విశేష స్పందన

లక్కవరపుకోట, ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్:

మండలములోని రంగరాయపురం లో 15 16 తేదీలలో జరిగిన శ్రీ మరిడి మాంబ తీర్థం సందర్భంగా 16 రాత్రి గ్రామ యువత ఆధ్వర్యములో నిర్వహించిన మా ఊరి ప్రేమ కథకి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది తెల్లవారు జామువరకు నాటకం కొనసాగగా ప్రజలు ఈ నాటకాన్ని ఆద్యంతం ఓపికగా తిలకించారు హీరో విలన్ హాస్య నటుల హీరో యిన్ పాత్రల్లో నటించిన నటులు తమ పాత్రలకు తగిన నటనతో ప్రేక్షకుల్ని ఎటూ కదలకుండా కట్టిపడేసారు ఈ నాటకము తలారి అవతారం మాస్టర్ ఎల్ కోట పతివాడ సతీష్ మాస్టర్ ఆధ్వర్యములో తెరకెక్కి ప్రజల ఆదరణ పొందింది.



## సెంచూరియన్‌తో ఎం.ఆర్. కళాశాల ఎంఒయు

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**
సెంచూరియన్ విశ్వవిద్యాలయం, మహారాజ కళాశాల (ఆర్ట్స్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. సోమవారం ఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సాంబశివరావు, సెంచూరియన్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి మధ్య ఈ ఒప్పందం కుదిరింది. నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం విద్యా ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన, విజ్ఞాన మార్పిడి, నైపుణ్యం మార్పిడి వంటి అవకాశాలకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ సన్నీ డయాల్, డీన్ డాక్టర్ విజయ్ బాబు, ఐక్యూఎసి హెడ్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ ప్రొఫెసర్ అనీల్ కుమార్, డీన్ డాక్టర్ పుష్పలత, డాక్టర్ పి.గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ను గెలిపించండి.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 17, (మేజర్ న్యూస్).**
నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తి, సౌమ్యుడు, మృదుభాషి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన పాకలపాటి రఘువర్మ ను గెలిపించాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండు రంగ వర ప్రసాద రావు ఒక ప్రకటనలో కోరారు.పగలపాటి రఘువర్మ విజయాన్ని కాంక్షిస్తూ గుమ్మ లక్ష్మీపురం లోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ , ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్, కేజీబీవీ , ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుమ్మ లక్ష్మీపురం లను సందర్శించి ఉపాధ్యాయులకు ఓటు వేయండి అని అభ్యర్థించారు. ఈయన వెంట ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. రవికుమార్, జిల్లా అధ్యక్షులు మర్రపు మహేష్, పూర్వ అధ్యక్షులు ఆర్ఎస్ దుర్గారావు, మజ్జి ఉపేంద్ర, కురుపాం మండల శాఖ ప్రధాన కార్యదర్శి, బంటు సింహాచలం గుమ్మ లక్ష్మీపురం ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## గాం గంటం దొర వారసులకు సొంతింటి కల సాకారం చేసిన క్షత్రియ సేవ సమితి

**3.5 కోట్లతో పక్కా గృహాలు నిర్మాణం**
**ఎన్ సి సి కి ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**





**కొయ్యూరు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్:**
మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అనుచరుడైన గాం గంటం దొర కుటుంబీకులకు ఎట్టకేలకు క్షత్రియ సేవాసమితి ద్వారా 3.5 కోట్లతో పక్కా ఇల్లు సమకూరాయి. నేటి ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా స్వతంత్ర పోరులో అల్లూరి సీతారామరాజు తో కలిసి గాం గంటం దొర, మల్లు దొర పోరాటం చేశారు. బ్రిటిష్ తెల్ల దొరలపై జరిగిన పోరులో గంటం దొర వీరమరణం పొందారు వీరి వారసులను పాలకులు పట్టించుకోలేదు. దశాబ్దాల తరబడి పూరి పాకలలో నివాసం ఉంటూ కాలం వెళ్ళబుచ్చారు.వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నేతలు పరామర్శలు చేసి హామీలు ఇచ్చారు తప్పితే సాయం చేసిన దాఖలాలు లేవు. క్షత్రియ సేవాసమితి చొరవ తీసుకుని నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ యాజమాన్యం అల్లూరి వెంకట సత్యనారాయణ మూర్తి ఎన్ సిసి చైర్మన్ దుర్గాప్రసాద్, దాట్ల సూర్యనారాయణ రాజు 3.5 కోట్లతో లంక వీధి సమీపంలోని ప్రభుత్వ భూములో రెండు బహుళ అంతస్తుల భవనాలు నిర్మించింది. జిల్లా కలెక్టర్ సహకారం తీసుకొని భవనాలకు విద్యుత్ వెలుగులు అనుమతులు ఇప్పించారు. అలాగే సోమవారం జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా గృహ ప్రారంభోత్సవంతో పాటు అల్లూరి గంటం దొర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ క్షత్రియ సేవా సమితి సభ్యులకు పేరు పేరునా అభినందనలు తెలియజేశారు. గంటం దొర వారసులైన 11 కుటుంబాలకు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వసంత్ర పోరాటంలో వీర మరణం పొందిన మన్యం వీరుల చరిత్రలను పొందిపరిచి పాఠ్య అంశాలలో ప్రచురించి నేటి తరానికి మన్యం స్వాతంత్ర చరిత్రను తెలియపరుచుటకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి కొయ్యూరు మండల స్థాయి అధికారులు తాసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్, ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్, ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్,పి ఆర్ జె ఈ రామకృష్ణ, కొయ్యూరు సీ ఐ వెంకటరమణ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పన్ను బకాయిలు తక్షణమే చెల్లించాలి: కమిషనర్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**
నగర పంచాయతీ ప్రజలు తక్షణమే పన్ను బకాయిలు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ కె అప్పలరాజు పిలుపునిచ్చారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం పర్యటించిన ఆయన బకాయిదారులను కలిసి, ఆస్తి, కుళాయి, ట్రేడ్, ఖాళీస్థలం తదితర పన్నులు చెల్లించాలని కోరారు. పన్నులు చెల్లించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి 31 లోగా చెల్లించి, నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. కమిషనర్ వెంట శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉమాభాస్కర్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## చుక్కా అభిషిక్త్‌కు గౌరవ డాక్టరేట్



**ఆరిలోవ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్**
జీవీఎంసీ, 9వవార్డు సంజయ్ గాంధీ కాలనీ ప్రాంతానికి చెందిన చుక్కా అభిషిక్త్ యంఎస్సీ (అగ్రికల్చరల్) జనటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ పై మేనేజ్మెంట్ చేసినందునకు గాను న్యూఢిల్లీలో గల ఫ్రాంక్‌ఫోర్డ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ ఆదివారం సత్కరించి గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఈ సందర్భంగా చుక్కా అభిషిక్త్ తండ్రి చుక్కా కుటుంబరావు విలేకరులతో మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచి తన కుమారుడు చదువుపై మక్కువతో ఎస్సి, ఇంటర్, డిగ్రీలలో మంచి మార్కులు సంపాదించి, పోస్ట్ గ్రాడ్యుయేషన్ యంఎస్సీ (అగ్రికల్చరల్) జనటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్లో మేనేజ్మెంట్ చేశారన్నారు. తన కుమారుడు చేసిన పరిశోధనను గుర్తించి న్యూఢిల్లీలో గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేయడం చాలా ఆనందంగా వుందన్నారు. డా. చుక్కా అభిషిక్త్ (హానోరియా కాసా)కు డాక్టరేట్ రావటం పట్ల తన మావయ్య దీపాటి అజయ్‌జెజ్, తల్లి విజయరాణిలు హర్షం వ్యక్తం చేశారు.

## డి పి ఎన్ రోడ్డు తో తీర ప్రాంత అభివృద్ధి.

**126.20 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారి తరహా అభివృద్ధి.**
**- కేంద్ర మంత్రి రామ్మోహన్ కు ప్రత్యేక ధన్యవాదాలు.**
**- వంశధార కాలువల ఆధునీకరణకు కృషి చేయండి.**
**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.**



**నరసన్నపేట ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్:**
దశాబ్దలకల కేంద్ర మంత్రి చొరవతో సకారమైందని, డోలా- పోలాకి- నౌపడ (డి పి ఎన్ ) రోడ్డు,జాతీయ రోడ్డు తరహా అభివృద్ధికి నిర్మాణానికి కేంద్ర పౌర విమానయాన మంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవతో 126.20 కోట్లు మంజూరు చేసి తీర ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులను సమకూర్చిన సందర్భముగా శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల నుండి వంశధార కాలువలు ఆధునికరణకు నోచుకోలేదని, కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరుకు సహకరించి ఈ ప్రాంత రైతుల అభివృద్ధికి భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం శ్రీకాకుళంలో కేంద్ర మంత్రి కార్యాలయంలో ఎమ్మెల్యే రమణమూర్తి మాట్లాడుతూ వెనుకబడిన తీర ప్రాంతం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలాగా సహాయ సహకారాలు అందజేస్తుందని, అందులో భాగంగా డిపియన్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి,మంత్రి రామ్మోహన్ నాయుడుకు అభినందనలు తెలియజేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే వంశధార కాలువ ఆధునికరణ,కరకట్టల పనులు పూర్తి చేసేందుకు, మోడరైజేషన్ పనులకు నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన ,పోలాకి మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీలు సమస్యలు పరిష్కారం చేయాలి సి.ఐ.టి.యు డిమాండ్



**మేజర్ న్యూస్ వి.మాడుగుల**
మండలంలో అంగన్వాడీ యూనియన్ పిలుపులో భాగంగా సోమవారం జీతాలు పెంచాలని మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరసన కార్యక్రమం చేశారు అనంతరం అంగన్వాడి ప్రాజెక్టు అధికారిణి సి.డి. పి.ఓ శ్రీదేవికి వినత పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్. సెక్రెటరీ జానకీ. యూనియన్ ప్రెసిడెంట్. ఆర్. రామలక్ష్మి . ఎన్.కొండాజి. బి.భాగ్యలక్ష్మి. మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అంగ న వాడి చేసిన సుదీర్ఘ పోరాటానికి నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ డిమాండ్ చేశారు గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాదయాత్ర సందర్భంలో అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అమలు చేయకపోవడంతో 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్సచారిత్రాత్మకమైన పోరాటం చేపట్టారని, సుదీర్ఘ పోరాట సందర్భంలో జులైలో వేతనాలు పెంచుతామని అలాగే మరో 11 రకాల డిమాండ్లను పరిష్కరిస్తామని మినిట్స్ కాపీ ఆధారంగా హామీ ఇచ్చారని తెలిపారు. టిడిపి జన సేన బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మినిట్స్ కాపీ హామీలు అమలు చేయాలని కోరుతూ అనేక దఫాలుగా మంత్రుల నుండి ముఖ్యమంత్రి వరకు విన్నవించుకున్నామని, కాని నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని మండిపడ్డారు.ధరల విపరీతంగా పెరుగుతున్నప్పటి కీ 2019 నుండి ఈనాటి వరకు అంగన్వాడి కార్మికుల జీతాలు పెరగలేదని కానీ వారిపై ప్రభుత్వ అనేక రకాలుగా యాప్ పేర్లు తో, నూతన విధానాలతో పని భారాలు పెంచుతూ తప్ప ఆర్థిక కష్టాలు మాత్రం గుర్తించడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిందని, ఆ తీర్పు అనుగుణంగా చంద్రబాబు ప్రభుత్వం మేనిఫెస్టో లో అంగన్వాడీల కు గ్రాడ్యుట్ అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు పూర్తిగా విస్మరించారని అన్నారు మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చాలని ప్రభుత్వ సర్వేలు నివేదికలు అందిస్తున్న ప్రభుత్వం మాత్రం జీవోను విడుదల చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న ప్రభుత్వం 7 వేల రూపాయలు వేతనం వస్తున్న అంగన్వాడీ లు కు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అంగన్వాడీ ల కు అందివ్వాలని అనేక సర్కిల్ లో ఉన్నప్పటికీ ప్రభుత్వం మోసం చేస్తుందని, అలాగే అంగన్వాడ మరణం అనంతరం దహన కార్యక్రమాలకు 20 వేల రూపాయలు ఇవ్వాలని మినిట్స్ కాపీ లో ఉన్నప్పటికీ, దానిని అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం చెప్పు కోగ కేవలం 15 వేల రూపాయలు మాత్రమే అందివ్వడం దుర్మార్గమని, పేదలకు ఇచ్చే పరిహారం లో కూడా ఐదు వేల రూపాయలు తగ్గించి ఇవ్వడం ప్రభుత్వం కావున పెండింగ్లో ఉన్న సెంటర్ బిల్లులు రెండు సంవత్సరాల నుంచి లేకుండా నిలిచిపోయాయని వెంటనే విడుదల చేయాలని అదే విధంగా రానున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడి సమస్యలపై చర్చించాలని, అంగన్వాడి జీతాలు పెంచాలి, మినీ ల కు జీవోలు విడుదల చేయాలి, హెల్ప ర్స్ రాజకీయ జోక్యం అరికట్టాలన అన్నారు ఈ కార్యక్రమంలో సి ఐ టి యు మండల నాయకులు. ఇరట.నరసింహమూర్తి. ఆర్.దేముడునాయుడు.కెభవాని పాల్గొన్నారు

## సీతం కళాశాల లో “ఎన్టీఏ నెట్ & కెరీర్ అవకాశాలు” అనే అంశంపై అవగాహన సదస్సు.



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**
పట్టణంలో గాజులరేగ , సీతం కళాశాల లో “ఎన్టీఏ నెట్ %ు% కెరీర్ అవకాశాలు ” అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా డాక్టర్ కె వెంకటేశ్వరులు ( అసోసియేట్ ప్రొఫెసర్ , %వీ×యూ% ) విచ్చేసారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరులు మాట్లాడుతూ , నెట్ అర్హత సాధించిన అభ్యర్థులు మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్లు, విశ్వవిద్యాలయాలలో ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలియజేసారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (%జీ=ఖీ)-ప్రాష్ట్ర.ణ% ను కొనసాగించడానికి స్టైఫండ్ కుడా అందిస్తుందన్నారు. కార్పొరేట్ రీసెర్చ్ అనలిస్ట్, పరిశోధనా విశ్లేషకులుగా పని చేయవచ్చు అన్నారు . పబ్లిక్ సెక్టార్ ఉద్యోగాలు కుడా నెట్ అర్హత కలిగిన అభ్యర్దులు పొందవచ్చన్నారు. నెట్ పరిక్ష ఎదురుకోడానికి కావాల్సిన మెలుకువలు కుడా తెలియజేసారు.ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ ఎం శశిభూషణ్ రావు గారు మాట్లాడుతూ %చీూ చీజు% మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో అకడమిక్ , రీసెర్చ్-ఆధారిత కెరీర్‌కు బలమైన పునాదిని అందిస్తుందని తెలిపారు. సీతాం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డాక్టర్ యస్ వరూధిని కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ అద్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ పోర్టల్ పరిశీలించిన జాయింట్ కలెక్టర్ .



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :-**
ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్ సోమవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రీ సర్వే ఆన్లైన్ పోర్టల్ ను పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియపై రెవెన్యూ సిబ్బందికి పలు సలహా సూచనలు చేశారు. రీ సర్వే పక్కాగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్దిష్టమైన గడువులోగా రీ సర్వే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజీబ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల భూముల్లో జీడి మొక్కల తొలగింపు పై ఎమ్మెల్యే ఆరా

**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్):**



మండలంలోని సంఘం వలస పంచాయతీ సీతంపేట గిరిజనలు సాగు భూముల్లో వేసుకున్న జీడి మొక్కలను తొలగింపును వెంటనే ఆపాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అటవీ శాఖ అధికారులను కోరారు. సోమవారం గిరిజనులు ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి 25 ఏళ్లుగా తమకు జీవనోపాధి అయిన జీడి మొక్కలను అటవీ శాఖ అధికారులు ఆకస్మికంగా వచ్చి యంత్రాలతో తొలగిస్తున్నారని, దీనివలన తాము ఉపాధి కోల్పోయి వీధిన పడే పరిస్థితి ఉందని ఎమ్మెల్యే కు తెలియజేయగా, స్పందించిన ఎమ్మెల్యే అటవీ శాఖ అధికారులకు ఫోన్ చేసి తాను క్షేత్రస్థాయిలో పర్యటించి విషయాన్ని ప్రభుత్వానికి తెలియచేస్తానని అంతవరకు జీడిమొక్కుల తొలగింపును ఆపాలని కోరగా అందుకు అటవీ శాఖ అధికారులు సమ్మతించారు. గిరిజనులు అందరికీ న్యాయం జరిగేలా తాను వచ్చి చూసిన తర్వాత ప్రభుత్వానికి నివేదిక అందచేస్తానని, అంత వరకు ఎలాంటి గాబరా పడవద్దని వారికి హామీ ఇవ్వడంతో గిరిజనులు వెనుదిరిగారు.

## బాలల హక్కుల ప్రతినిది.సి.హెచ్ విశాలాక్షి రాష్ట్ర కన్వీనర్ విశాఖ జిల్లా కోఆర్డినేటర్ గా ఏక గ్రీవ ఎన్నిక



గత కొన్నేళ్లుగా బాల ల హక్కుల పరిరక్షణ కు కృషి చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక వార్షిక సమావేశం ఆదివారం 16వ తేదీన విజయవాడ వేదికగా జరిగింది 14 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు ఎం.వి.ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఎం.వెంకటరెడ్డి నేతృత్వం లో జరిగిన సమావేశం లో రాష్ట్రము లో బాలల హక్కుల పరిరక్షణ గురించి చర్చిచారు. ముఖ్యం గా వెచ్చే బడ్జెట్ లో 20 శాతం విద్య కు కేటాయించాలని...విద్యావిధానం ప్రకటించ్చాలని..ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని తీర్మాణించారు తరువాత రెండేళ్ల కాల పరిమితికి వేదిక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర కన్వీనర్ మరియు విశాఖ జిల్లా కోఆర్డినేటరగా నాగరానికి చిరపరిచుతు రాలు స్వచ్ఛంద సంస్థ దాత్రి అధ్యక్షు రాలు సి.హెచ్. విశాలక్షీ ని ఎకగ్రీవంగా ఎన్నున్నారు ఈమె ఎన్నిక ద్వారా విశాఖ జిల్లా కు సమచిత న్యాయం జరిగి నట్టు అయంది ఈమె ఏకగ్రీవ ఎన్నిక పట్ల విశాఖ స్వంచ్ఛంద సంస్థ ల ఫోరమ్ మరియు రాష్ట్ర బాలల హక్కుల సలహా దారుడు నరవ ప్రకాశ రావు హర్షం ప్రకటించ్చారు .

## ఆరోగ్య సర్వే లు పక్కగా నిర్వహించాలి.......

**జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు**

**సీతానగరం,ఫిబ్రవరి17 మేజర్ న్యూస్....**



ఆరోగ్య సర్వే లు పక్కగా నిర్వహించి,వ్యాధి లక్షణాలు గుర్తించాలని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. బూర్జ గ్రామంలో హెల్త్%ు%వెల్నెస్ కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ రోజూ ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్య సేవలు వినియోగించుకుంటున్నారు ఓపి రికార్డు తనిఖీ చేసి చికిత్సా వివరాలు పరిశీలించారు.దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం ఏ మేరకు మెరుగుపడుతుందో పర్యవేక్షించాలన్నారు. ఎన్సీడి సర్వే పై ఆరా తీసి ఇప్పటివరకు పూర్తి చేసిన సర్వే లో ఎటువంటి ఆరోగ్య సమస్యలు గుర్తించారు,అలాగే క్యాన్సర్ స్క్రీనింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.క్యాన్సర్ లక్షణాలు సకాలంలో గుర్తించడం అవసరమని తద్వారా వ్యాధి ముప్పు తప్పించవచ్చని ముఖ్యంగా ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్ లక్షణాలు గుర్తించడం పై ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు.కొత్తగా దీర్ఘకాలిక రోగులను గుర్తిస్తే త్వరగా చికిత్స అందించాలన్నారు. లెప్రసీ సర్వే, స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ పై ఆరా తీశారు. నిర్దేశించిన సమయానికి సర్వేలు పూర్తి చేయాలన్నారు.ఈనెల 10న జరిగిన డీవార్మింగ్ ప్రోగ్రాం లో మాత్రలు వేయబడని వారికి ఈరోజు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. గ్రామంలో ఎక్కడైనా జ్వరాలు,డయేరియా లక్షణాలు గుర్తిస్తే వెంటనే ఆరోగ్య కార్యాలయానికి తెలియజేయాలన్నారు. త్రాగు నీటి స్వచ్ఛత పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ వివరాలు తెలుసుకున్నారు.కేంద్రంలో మందులు లభ్యత,వైద్య పరికరాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు.104 వాహనంలో మందులు లభ్యత, ఈసిజి పరికరం పనితీరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి. రమ్యసాయి, వైద్య సిబ్బంది గాయత్రి, నరసమ్మ,104 సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్ష..

**ప్రైవేటు వైద్యం అందనంత ఎత్తులో.. . ల్యాబ్ మనదే, మందుల షాపు మనదే...**

**- వైద్యం పేరిట ఘరానా దోపిడి.**



నరసన్నపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ :

వైద్యో నారాయణో హరి అన్నారు పెద్దలు. అతి పవిత్రమైన వైద్య వృత్తి నేడు కాసుల వేటలో కళంకితమవుతుంది. రోగుల అనారోగ్యంతో ఆటలాడుతూ టెస్టులు, మందుల పేరిట దోపిడీ చేస్తుందనే అపవాదు మూటగట్టుకుంటుంది. కొందరు వైద్యుల నిర్వాకం వల్ల అందరి పైన చెడ్డ అభిప్రాయం కలుగుతుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడి అనారోగ్యమే వైద్యులకు మహాభాగ్యంగా మారిపోయింది. పలు ప్రైవేట్ వైద్యశాలలు రోగులను నిలువు దోపిడీ చేస్తున్నాయి. మందులు షాపులో వైద్యశాలలుగా నిర్వహిస్తున్న వారు దోపిడీలో భాగస్వాములు అవుతున్నారు. ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని ప్రజలు ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తూ ఒళ్ళు ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. టెస్టుల పేరిట వేలాది రూపాయలు గుంజుకుంటున్న వైనం విస్మయానికి గురిచేస్తుంది. వైద్యులను సంప్రదించడానికి వెళ్లిన రోగులకురోగంతో సంబంధం లేని ఎన్నో టెస్టులు రాసిఆసుపత్రి ఆవరణలోనేరోగ నిర్ధారణ పరీక్షల పేరిట దోపిడీ జరుగుతుంది. అన్ని టెస్టులు అయిపోయిన తర్వాతరోగం చిన్నదైనా అధిక ధరలు వసూలు చేసే మందులను రాస్తూ ఆసుపత్రి ఆవరణలోనే మందులు షాపుల నిర్వహిస్తూ అచ్చట మాత్రమే దొరికే నాణ్యత కరువైన నాసిరకం మందులను ఎటువంటి రాయితీలు లేకుండా విక్రయించేస్తూ రోగులకు జోబులు ఖాళీ చేస్తున్నారు. వీటిని నిరోధించవలసిన ప్రభుత్వ అధికారులు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మనము మనము భాయి భాయి అంటూ ప్రైవేట్ ఆసుపత్రులతో మూలాఖత్ నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనాసామాన్యుడకు అధిక భారంగా మారిన వైద్యం పట్ల ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకోవలసిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. వైద్యులను రోగులు దేవతలుగా కొలుస్తారు డబ్బు కోసం ప్రజా ఆరోగ్యాన్నిపణంగా పెడుతున్న కొందరు వైద్యల ధన దాహానికి బలైపోతున్న రోగులు ప్రాణం మీద తీపి తో ఎంత డబ్బైనా ఖర్చు పెట్టడానికి సిద్ధం అవుతున్నారు. రోగుల బలహీనతను రోగం పేరుతో ఉన్న బలహీనత సొమ్ము చేసుకుంటున్న వైద్యం పట్ల ప్రజలలో అసహ్య భావన కలుగుతుంది. ప్రభుత్వం వైద్యం పేరిట జరుగుతున్న భారీ దోపిడీకి అడ్డుకట్ట వేయలేకపోవడమే వైద్యులు ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారు. ప్రజలకు అత్యవసరమైన విద్యా వైద్యంలో సాగుతున్న అధిక ధోపిడి నిరోధించి, సామాన్యులకు రక్షించాలని, ప్రభుత్వాలు విద్యకు వైద్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చి దోపిడీ నివారించాలని, ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో నాణ్యమైన వైద్యాన్ని అందించి, మందులను ఉచితంగా అందజేసేటట్లు చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీస్ నిరోధించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కోమార్తి రైతు సేవ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి..



నరసన్నపేట ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్:

మండలంలోని కోమార్తి రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి త్రినాధ స్వామి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయదారుల విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు వివరాల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అందజేసే రైతు సంక్షేమానికి గుర్తింపు సంఖ్య ముఖ్య అవసరమని, రైతులందరూ ఈ నమోదు ప్రక్రియలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సునీత, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆరిలోవ కేర్ హాస్పిటల్ లో రోగి బంధువులు ఆందోళన

**గుండే ఆపరేషన్ ఫేల్ కావడంతో చోడవరంకు చెందిన వ్యక్తిమృతి**

**రోగి మృతి చెందిన, ఐదు లక్షలు డిమాండ్ చేసిన హాస్పిటల్ యాజమాన్యం**





ఆరిలోవ, ఫిబ్రవరి17, మేజర్ న్యూస్

ఆరిలోవ చిన గదిలి ప్రాంతంలో ఉన్న లో కేర్ హాస్పిటల్ చోడవరం కు చెందిన బండి శ్రీధర్ (55) ఛాతి నొప్పితో ఆదివారం సాయంత్రం 6.30కు హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. హార్ట్ ఆపరేషన్ పడుతుంది స్టంట్ వెయ్యాలని చెప్పి హాస్పిటల్ డాక్టర్ 60 వేలు బిల్లు కట్టించుకున్నారు. రాత్రి 1గంటకు ఐసీయూ లోకి వెళ్లి చూస్తే పేసెంట్ మరణించాడని పేసెంట్ కొడుకు చూసి డాక్టర్స్ కు చెప్పే వరకు చనిపోయినట్లు నిర్ధారణ చెయ్యలేదని బంధువులు ఆరోపించారు. చనిపోయిన బాడీని అడిగితే 5 లక్షల కట్టమని లేనిపక్షంలో బాడీనివ్వడం కుదరదని హాస్పిటల్ యాజమాన్యం కుటుంబ సభ్యులు కు చెప్పడంతో హాస్పిటల్ ఎదుట బంధువులు సోమవారం ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు నేతృత్వంలో పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలతో మాట్లాడి సమస్యను తెలుసుకొని, హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కొంతమేర సొమ్ము కట్టించి బాడీని బంధువులకు అప్పగించారు. కేర్ యాజమాన్యం మాట్లాడుతూ కావాలనే మా హాస్పిటల్ పరువు తీసేందుకు, బంధువులు కొంతమంది కావాలని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేశారని వాపోయారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కర్రీ సాయి కృష్ణ



మునగపాక ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్

పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి గ్రామం లిఖిత పబ్లిక్ స్కూల్, అక్షర పబ్లిక్ స్కూల్, నోబుల్ స్కూల్, విశ్వకవి స్కూల్, విశ్వకవి జూనియర్ కాలేజ్, విశ్వకవి డిగ్రీ కాలేజ్ లలో %మీాజ% ఎన్నికల ప్రచారం లో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కర్రి సాయికృష్ణ పాల్గొని టీచింగ్ మరియు నాన్-టీచింగ్ స్టాఫ్ కు %మీాజ% ఎన్నికల ప్రాముఖ్యత, మొదటి ప్రాధాన్యత ఓటును పేరాబత్తుల రాజశేఖర్ కి వేయాల్సిందిగా ఓటర్లను కోరడమైనది.

## రోడ్డు అక్రమాణులు తొలగించకపోతేకఠిన చర్యలు

**బొబ్బిలి రూరల్ సి. ఐ కె నారాయణ రావు**





రామభద్రపురం మేజర్ న్యూస్

మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న అక్రమాణులు తొలగించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ కే నారాయణ రావుహెచ్చరించారు సోమవారం బైపాస్ రోడ్డు నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఉన్న రోడ్డు అక్రమానులు ఆయన స్వయంగా పరిశీలించి వ్యాపారులతో మాట్లాడారు ఈ రోడ్డు అక్రమాణులు కారణగా ట్రాఫిక్ తరచూఅంతరాయం ఏర్పడుతుందని ఇందులో భాగంగా అక్రమణ దారులు స్వచ్ఛంగా తొలగించకపోతే నోటీసులు ఇచ్చి తమె తొలగిస్తామని తెలిపారు దీనిపై రెవెన్యూ ఆర్ అండ్ బి గ్రామపంచాయతి సహకారంతో సమావేశం ఏర్పాటు చేసి ఈ రోడ్డు అక్రమాణులు నిరోధిస్తామని తెలిపారు అలాగే మండల కేంద్రంలోని సాలూరు వైపు నుంచి పూడి విదికి వెళ్ళే రహదారి ట్రాఫిక్ అంతరాయ ని నిరోధించడానికి చర్యలు తీసుకుంటామని ఇందులో భాగంగా బొబ్బిలి నుంచి సాలూరు వెళ్లే అన్ని మోటరు వాహనాలు పూడి వీధి మీదగా వెళ్లాలని సాలూరు నుంచి బొబ్బిలి వైపు. వచ్చే.ఆన్ని వాహనాలు బైపాస్ రోడ్డు మీదగా గాంధీ బొమ్మసెంటర్ నుంచి బొబ్బిలి వెళ్లడానికి అనుమతులు జారీ చేస్తామని తెలిపారు వాహనదారులంతా ఈ నిర్ణయాన్ని గమనించి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు ఈయనవెంట ఎస్సై వెలమల ప్రసాదరావు పాల్గొన్నారు

## జర్నలిస్టుపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

**కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు ధర్నా జెసి కి వినతి ....**




విజయనగరం టౌన్ , ఫిబ్రవరి16 , మేజర్ న్యూస్ :

మక్కువ మండలం విలేకరి మల్యాడ రామారావుపై టిడిపి మక్కువ మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు ఆదివారం దాడికి పాల్పడ్డారు. చంపుతానని బెదిరించారు వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టు సంఘాలు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు .ధర్నా ను ఉద్దేశించి జర్నలిస్టు సంఘాలు నాయకులు శివ ప్రసాద్, ఎం ఎం నాయుడు, కోటేశ్వరరావు, రాము లు మాట్లాడుతూ 'ఎన్నికల కోడ్ అధికారులకు పట్టదా?' అనే శీర్షికతో ఈనెల 3వ తేదీన ప్రజాశక్తి దినపత్రికలో వార్త వచ్చింది. దీనిపై కక్ష పెట్టుకున్న వేణుగోపాల్ నాయుడు ఈనెల 16న ఎ. వెంకంపేట - కాశీపట్నం రోడ్డు నిర్మాణ పనుల పరిశీలనకు వెళ్లిన విలేకరి రామారావుపై తీవ్రంగా ఊగిపోతూ 'మా మంత్రిగారిపైనే వార్తలు రాస్తావా? అంటూ ఏకవచనం, అసభ్యకరమైన పదజాలంతో భౌతిక దాడికి పాల్పడ్డారన్నారు. 'నేను రాసింది మంత్రిగారిపై కాదు... ఎన్నికల కోడ్ అమలు తీరుపైన' అంటూ విలేకరి సముదాయించినప్పటికీ వేణగోపాలనాయుడు మాత్రం అవేవీ పట్టించుకోకుండా తీవ్ర ఆగ్రహంతో ఊగిపోవడం సరికాదన్నారు.. 'మాపైన వార్తలు రాయడానికి విలేకరులంతా భయపడతారు... ఎవరికీ లేని బాధ నీకెందుకు' అంటూ రామారావుపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. భార్యా, పిల్లలకి కూడా దూరమైపోతావు ఈ రోజు అంటూ బెదిరించారన్నారు. ఈనేపథ్యంలో అదే రోజు (ఆదివారం) మక్కువ పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశారు. సమాజ శ్రేయస్సు కోసం వార్తలు రాస్తున్న ప్రజాశక్తి విలేకరి రామారావుపై దాడికి పాల్పడిన వేణుగోపాల్ నాయుడు పై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని కోరుతున్నామన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే మరింత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా లో అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యుత్తు మీటర్ రీడింగ్ వర్కర్స్‌కి ఉద్యోగ భద్రత కల్పించండి.



విజయనగరం టౌన్ , ఫిబ్రవరి17 , మేజర్ న్యూస్ :

విద్యుత్తు స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చి వేలాదిమంది విద్యుత్తు మీటర్ రీడింగ్ తీసే వర్కర్ల పొట్టలు కొడతారా ముఖ్యమంత్రి గారూ ఎ.పి విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.డి శివారెడ్డి , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మండిపడ్డారు.

సోమవారం ఉదయం డి.ఎన్.ఆర్ అమర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎ. పి విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ అనుబంధం ) రాష్ట్ర ప్రధమ మహాసభ గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. అనంతరం కె.ఎస్.డి శివారెడ్డి, బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలోని ఎస్పిడిసిఎల్, సిపిడిసిఎల్, ఇపిడిసిఎల్ పరిధిలో సుమారు 4 వేల మంది విద్యుత్ మీటర్ రీడర్స్ గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. ప్రతి రోజూ ఇంటింటికి వెళ్లి కరెంట్ రీడింగ్ తీసి కన్స్యూమర్స్కు ఇవ్వటంతోపాటు సంస్థకు ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్నారన్నారు. విద్యుత్ సంస్థనే నమ్ముకుని ఎప్పటికైనా సంస్థలోనే ఉద్యోగ భద్రత దొరుకుతుందని ఆశతో పని చేస్తున్న మీటర్ రీడింగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చి రీడర్ల ఉపాధి తీసేసి రోడ్డు పాలు చేయాలని దుర్మార్గపు ఆలోచనతో చాప కింద నీరులా వ్యవహరిస్తుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కొక్క సర్వీసుకు కేవలం 3.60 పైసల పీసురేటుతో నెలకు 6 వేల నుండి 10 వేల రూపాయల లోపు మాత్రమే వేతనంతో పని చేస్తు వారి కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వేతన జీవుల పై ఇలాంటి నిర్ణయాలు చేయడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతూ ఏనాటికైనా సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని యాజమాన్యం పైన, ప్రభుత్వం పైన వివిధ రూపాలలో ఒత్తిడి తెస్తూ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. అనేక సంవత్సరాలుగా మీటర్ రీడర్స్ను ఐక్యం చేస్తూ వేతనాల పెంపుకోసం, ఉద్యోగ భద్రత కోసం యూనియన్ కృషి చేస్తున్నదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టికి మీటర్ రీడర్ల సమస్యలు తీసుకుపోవటం, ఉద్యోగ భద్రత కోసం సంప్రదింపులు, వినతులు, ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. రాబోయో కాలంలో మీటర్ రీడర్ల ఉద్యోగ భద్రత కోసం భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకు ఫిబ్రవరి 19, 20 తేదీల్లో రాష్ట్ర మహాసభలు విజయవాడలో నిర్వహిస్తున్నామనీ తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే మహాసభలకు ఉమ్మడి 13 జిల్లాల నుండి, మూడు డిస్కంల నుండి సుమారు 1500 మంది మీటర్ రీడర్స్ ప్రతినిధులుగా హాజరవుతారనీ తెలిపారు. ఈ మహాసభలకు మీటర్ రీడర్స్ అందరూ వెళ్ళి జయప్రదం చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకోవడం కోసం సంసిద్ధం అవ్వాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాసరావు, పసుమర్తి శ్రీకాంత్ (ఎస్. కోట సబ్ డివిజన్), విజయనగరం సబ్ డివిజన్ నుంచి బాసిన దివాకర్, గోక రమణ, సువ్వాడ శ్రీను, బెల్లాన రాము, పట్నాయకుని సతీష్ కుమార్, ఎమ్.డి యాసిన్, బొట్ట జగదీష్, పి.ఎస్.ఎన్ భూషణరావు, కూనిబిల్లి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి విజయనగరం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

జిల్లా ప్రయాణీకులకు, శివ భక్తులకు మహా శివరాత్రి జాతర సందర్భముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయనగరం, ఎస్.కోట డిపోల నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజా రవాణా అధికారి సి. హెచ్. అప్పలనారాయణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 26,27 రామతీర్థాలకు 45 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం, రణస్థలం, మీదగా రామతీర్థాలకు శ్రీకాకుళం -2 నుండి 10 బస్సులు, అలాగే పాలకొండ, చీపురుపల్లి, గరివిడి మీదుగా రామతీర్థాలకు పాలకొండ డిపో నుండి 20 బస్సులు, అదేవిధంగా ఎస్.కోట డిపో నుండి పుణ్యగిరి కి 35 బస్సులు, ఎస్.కోట నుండి సన్యాసి పాలెం కు 10 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, .శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సుల ఏర్పాటు రిజర్వేషన్ కొరకు %ఓఓఓ.ఖజూంతీఓశీఅశ్రీఱఅవ.ఱఅ% అనే వెబ్ సైట్ ద్వారా టికెట్స్ బుక్ చేసుకొనే సదుపాయము కల్పించా మన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. మరిన్ని వివరాలకు 9959225620,9494331213,9440359596 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఆలయం పునఃప్రతిష్ట లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే







పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్):

మండలంలోని తాళ్ళబురిడి గ్రామ సాకి గెడ్డ తీరాన పురాతన కాలం నుంచి కొలువైతున్న శ్రీ గంగా పరమేశ్వర స్వామి ఆలయం పునః ప్రతిష్ట కార్యక్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే జోగారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 15వ తేదీ నుంచి స్వామి వారి ఆలయ పురం ప్రతిష్ట కార్యక్రమం పూజలో జరుగుతున్నాయి చివరి రోజు ప్రాణప్రతిష్టతో పాటు పూర్ణాహుతి అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజానీకం అంతా సంతోషంగా ఆరోగ్యంగా చూడాలని, లయకారుడైన పరమశివుడు అన్ని విధాలుగా ప్రజలకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, జడ్పీటీసీ బలగ రేవతమ్మ, సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ చప్ప రామకృష్ణ, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, వైస్ ఎంపీపీ బంకురి రవి కుమార్, మాజీ ఆత్మ చైర్మన్ యంద్రాపు తిరుపతి రావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయగడ టు హైదరాబాద్, తిరుపతి ప్రాంతాలకు రెండు ట్రైన్లు నడపాలని జిఎం కు వినతి

**నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**






పార్వతీపురం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :

పార్వతీపురం జిల్లా కేంద్రం అయిందిని ఆ స్థాయిలో రైల్వే స్టేషన్ లో అభివృద్ధి రైలు సౌకర్యము అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎం పరమేశ్వర్ ఫక్వాల్ ను కోరారు. అమృతభారత్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను చూసేందుకు జిఎం వచ్చారు. ఎమ్మెల్యే ఆయన కలిసి పార్వతీపురం పట్టణం పరిధిలో కిలోమీటర్ దూరంలో రెండు రైల్వే స్టేషన్ లు ఉన్నాయని వాటి ప్రాధాన్యతను జీఎంకు వివరించారు. అక్కడ కార్యక్రమాల ఇక్కడ కార్యక్రమాలు ఇక్కడ రెండు స్టేషన్లో జరిగేలా చూడాలని అది ఈ ప్రాంత ప్రజల సెంటిమెంట్ అని వివరించారు. అలాగే రాయగడ నుంచి పార్వతీపురం మీదగా హైదరాబాదు, తిరుపతి ప్రాంతాలకు రెండు ట్రైన్లు నడిపించాలని కోరారు . బెలగాం ప్రాంతంలో రైల్వే గేట్ పెడితే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లై ఓవర్ లేదా అండర్ బ్రిడ్జ్ సాంకేతిక పరంగా ఏది సాధ్యమైతే అది నిర్మించాలని సమస్యను పరిష్కరించాలని జి.ఎం దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాలో పెద్ద గ్రామం నర్సిపురం గ్రామానికి గతంలో రెండు రైలు బళ్ళు హాల్టు ఉండేదిని వాటిని పునరుద్ధరించాలని దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. అలాగే రైల్వే స్టేషన్ లో వృద్ధులు,దివ్యాంగులు కోసం ఎక్స్ లెటర్, లిఫ్ట్ సౌకర్యాలు కల్పించాలని జిఎంకు వివరించారు. వీటన్నింటికీ జిఎం సానుకూల స్పందన తెలియజేశారని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ఈ సమస్యలకు సంబంధించి రైల్వే బోర్డు చైర్మన్ కు వినతులు పంపించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్వతీపురం రైల్వే స్టేషన్ ఆధునిక అంగులతో ఆకర్షణీయంగా అద్భుతంగా సుందరంగా మార్చుకునేలా అడుగులు వేస్తున్నామని మునుముందు మరిన్ని సౌకర్యాలు కలిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.

# పదో తరగతి పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులు 28984 మంది

**ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షకు హాజరుకానున్న పదవ తరగతి విద్యార్థులు 807 మంది**
**ఇంటర్మీడియట్ విద్యార్థులు 1553 మంది - పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**
**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



శ్రీకాకుళం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి, ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సంబంధిత అధికారులుతో సోమవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పి కె వి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్రాత పరీక్షలు మార్చి 17వ తేదీ నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు ఉదయం 9.30 గంటలు నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. జిల్లాలో ఎస్ఎస్సి పదవతరగతి పరీక్షకు హాజరుకానున్న విద్యార్థినీ విద్యార్థులు 28984 మంది అని అందునిమిత్తం జిల్లాలో 149 పరీక్ష కేంద్రాలకు 149 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 07 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎపిఓఎస్ఎస్ ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు 807 మంది హాజరు కానున్నట్లు అందునిమిత్తం జిల్లాలో 08 పరీక్ష కేంద్రాలకు 08 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 02 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే ఎపిఓఎస్ఎస్ ఇంటర్ పరీక్షలు మార్చి 03 నుండి 15వ తేదీ వరకు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటలవరకు జరుగనున్నాయని, ఆపరీక్షలకు 1553 మంది హాజరు కానున్నట్లు అందునిమిత్తం జిల్లాలో 08 పరీక్ష కేంద్రాలకు 08 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 02 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు , పారా మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి చేరుకోవాలన్నారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే స్ట్రాంగ్ రూమ్ ల నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు వారి స్థాయిలో సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య మాట్లాడుతూ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అందుకు సంబంధిచిన శాఖలా అధికారులు సమన్వయంతో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంటటేశ్వర రావు, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిప్రత్యుషా, ఎసిఇ లియాఖత్ అలీఖాన్, జిల్లా ఒకేషనల్ అధికారి తవిటినాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బాల మురళీ క్రిష్ణ, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి వరప్రసాద్, యూత్ కో ఆర్డినేటర్ ఉజ్వల్, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



శ్రీకాకుళం , ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

ఎపిపిఎస్సి ఆధ్వర్యంలో ఈ నెల 23న జరిగే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై కోఆర్డినేటింగ్ అధికారులు, లైజనింగ్ అధికారులు, ఛీఫ్ సూపరింటిండెంట్లు తో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పి కె వి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవిన్యూ అధికారి వెంటటేశ్వర రావు తో కలసి పాల్గొని సెంటర్ల వారీగా వివిధ ప్రభుత్వ శాఖలు చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు అన్ని రకాలుగా సన్నద్దం కావాలని ఆదేశించారు. 23వ తేదీ ఉదయం 10 నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5.30 వరకు పరీక్ష జరుగుతుందని చెప్పారు. దీనికోసం శ్రీకాకుళం, ఎచ్చెర్ల లో మొత్తం 15పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని 5535 మంది సభ్యులు పరీక్షలు వ్రానున్నట్లు తెలిపారు. ఆరోజు పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ కేంద్రం వద్దా త్రాగునీరు, మరుగుదొడ్లు, సరైన లైటింగ్ ఉండేటట్టుగా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేయాలని, అవకాశం ఉన్నచోట ముందు జాగ్రత్తగా జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా ఆర్‌టిసి బస్సులు నడపాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంటటేశ్వర రావు, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిప్రత్యుషా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బాల మురళీ క్రిష్ణ, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి వరప్రసాద్, యూత్ కో ఆర్డినేటర్ ఉజ్వల్, హెచ్ సెక్షన్ సూపరేంటెండెంట్ చక్రవర్తి, 15పరిక్షా కేంద్రాలకు నియమించిన లైజనింగ్ అధికారులు సిబ్బంది ఆయా కళాశాలల ప్రతినిధులు, సెక్షన్ ఇన్ఛార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన దుమ్మంగి మాజీ సర్పంచ్ అప్పలస్వామి

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనువాసరావు**
**వైకాపా నుంచి బిజెపి తీర్థం పుచ్చుకున్న అప్పలస్వామి తదితరులు**
**తాడికొండ ఎంపీటీసీ నిమ్మక భాస్కరరావు,జిఎల్ పురం బిజెపి అధ్యక్షులు దివాకర్ ల ఆధ్వర్యంలో చేరిక**



గరుగుబిల్లి, ఫిబ్రవరి17, మేజర్ న్యూస్:

గుమ్మలక్ష్మీపురం మండలం దుమ్మంగి మాజీ సర్పంచ్ కడ్రక అప్పలస్వామి తో పాటు పలు కుటుంబాల వారు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి భారతీయ జనత పార్టీలో చేరారు. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం మాజీ సర్పంచ్ అప్పలస్వామితో పాటు పలు కుటుంబాల వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాసరావుతో పాటు, తాడికొండ ఎంపిటిసి సభ్యులు నిమ్మక భాస్కరరావు, గుమ్మలక్ష్మీపురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దింటి దివాకర్ లు భారతీయ జనతా పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని కురుపాము నియోజ కవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఆరు రోజులు జ్ఞాన జ్యోతి పై శిక్షణ.!

**అంగన్వాడీ కార్యర్తలు హాజరు కావాలి.!**
**ఎంఈఓ లు యం. చంద్రశేఖర్ టి.ధర్మ శ్రీనులు వెల్లడి.!**



మెరకముడిదాం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్.

మెరక ముడిదాం మండల ఎడ్యుకేషనల్ కార్యాలయంలో సీడీపీఓ లు రిసోర్స్ పర్సన్ లతో "120 రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం" పై టి. వి షోలో చర్చించినట్లు ఎంఈఓ లు యం. చంద్రశేఖర్ టి. ధర్మశ్రీనులు తెలిపారు. సిడీపీఓలు, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్ లతో అంగన్వాడీ కార్యకర్తలుకు 6 రోజులు పాటు శిక్షణా కార్యక్రమం ఈ నెల 18 19 20 22 24 25 తేదీలలో ఉంటుందని ఎంఈఓ లు చంద్రశేఖర్, ధర్మ శ్రేణులు తెలిపారు. మెరకముడిదాం మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఈ శిక్షణకు మండలంలో అన్ని అంగనవాడి కేంద్రాల కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. కార్యకర్తలు అందరూ విధిగా హాజరుకావాలని కోరారు.

# రావుపల్లి పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహావిష్కరణ

**విగ్రహం ఆవిష్కరించిన టిడిపి నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు**
**విద్యార్థులు చక్కగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి**
**బోను సత్యనారాయణ మాస్టారు, హెచ్ ఎం బొంతాడ జానకిలు ఆకాంక్ష**

గరుగుబిల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:



విద్యార్థులు చక్కగా చదువు కుని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు అన్నారు. మండల పరిధి లోని రావుపల్లి గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బొంతాడ జగన్నాధరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహమును బోను సత్యనారా యణ మాస్టారు, విజయలక్ష్మి దంప తులు ఆవిష్కరించారు. ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాస్టారు మాట్లా డుతూ విద్యార్థులకు తగు సూచ నలు సలహాలను అంద జేశారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు బొంతాడ జానకి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వల్లరిగుడబలో ఉచిత మెగా వైద్యశిబిరం

**గ్రామపంచాయతీ సర్పంచ్ రౌతు గోవిందనాయుడు వెల్లడి**
**రాగోలు జెమ్స్ హాస్పిటల్ వైద్యులచే తనిఖీలు**
**పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరము సద్వినియోగం చేసుకోవాలి**
**జెమ్స్ హాస్పటల్ ఏరియా మేనేజర్ రమేష్, పి ఆర్ ఓ రాజులు వెల్లడి**

గరుగుబిల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:



మండల పరిధిలోని వల్లరి గుడబ గ్రామంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహించడం జరుగుతోందని గ్రామపంచాయతీ సర్పంచ్ రౌతు గోవి%శీ%దనాయుడు తెలిపారు. ఈమేరకు శ్రీకాకుళం జిల్లా రాగోలు జేమ్స్ హాస్పిటల్ కి చెందిన వైద్యులు ఉచి త మెగా వైద్య శిబిరంలో పాల్గొని తనిఖీలు నిర్వహించను న్నారని పేర్కొన్నారు. ఈవైద్య శిబిరంలో గుండె వ్యాధులు, ఎముకులు మరియు కీళ్ల సంబంధిత వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, సంబంధిత వ్యాధులపై ఉచిత మెగా వైద్య శిబి రంలో తనిఖీలు నిర్వహిం చడం జరుగుతుందని సర్పంచ్ గోవిందనాయుడు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరము ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించనున్నా మన్నారు. వైద్య శిబిరంలో ఆపరేషన్ లు అవ సరమైన వారికి రాగోలు జెమ్స్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీపథకం ద్వారా ఉచితంగా చేయడం జరుగు తుందని వెల్లడించారు. ఉచి త మెగా వైద్య శిబిరమును వల్లరి గుడబ గ్రామముతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.

# 20న జెడ్.పి.స్థాయి సంఘ సమావేశాలు

**జిల్లా పరిషత్ సి.ఈ.ఓ వెల్లడి**

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు 2025 ఫిబ్రవరి 20వ తేదిన నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన జారీచేసారు. 2025, ఫిబ్రవరి 20వ తేది న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గం.లకు స్థాయి సంఘాల సమావేశం ప్రారంభం అవుతాయన్నారు. ఉదయం 10.30 గం.లకు 6వ స్థాయి, 11.30 గం.లకు 3వ స్థాయి, మధ్యాహ్నం 12.30 గం.లకు5వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2.30 గం.ల నుండి 2,4,1%డ%7స్థాయి సంఘాల సమావేశాలు జరగనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## బహుజన అధికారులపై
# కక్ష సాధింపు చర్యలు చేస్తే సహించం

**బహుజన నాయకులు బొట్టా నాగరాజు.**



నర్సీపట్నం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్:

రాష్ట్రంలో బహుజన అధికారులపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడితే ఊరుకునేది లేదని బహుజన ఐక్యవేదిక నాయకులు బొట్టా నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం నర్సీపట్నంలో బి.ఐ.వి. కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు బహుజన అధికారులు అయిన మాజీ సిఐడి చీఫ్, ఐపీఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ పై కక్షగట్టి, అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఇప్పటికీ ఆయనకు పోస్టింగ్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం దారుణమన్నారు. అట్టడుగు వర్గాల సమాజం బాగుపడాలని నిరంతరం వారు బాగుకై అహర్నిశలు కృషి చేస్తున్న పి.వి. సునీల్ కుమార్ పై కక్షగట్టి ఇబ్బందులు పెట్టడం సరికాదని, అధికారులు రాజ్యాంగానికి లోబడి ఉద్యోగాలు చేస్తారని,అలాంటివారిని ఇబ్బందులు పెడితే రాజ్యాంగాన్ని వ్యతిరేకించినట్టునన్నారు. పీవి సునీల్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఉత్తమ పోలీస్ అధికారిగా ఎన్నో అవార్డులు అందుకున్నారన్నారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి ఆయనపై కక్ష సాధింపు చర్యలు ఆపి, పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బహుజనులుగా రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాగే డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుకు దళిత బహుజన అధికారులన్నా, ప్రజలన్న చులకన భావం ఉందని, ఇదే ధోరణి కొనసాగిస్తే రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక నాయకులు ఎన్.చిరంజీవి, వి.సంజీవ్, కొల్లు గంగాధర్ పాల్గొన్నారు.

# తామర కండిలో ఉపాధి పనుల పరిశీలన



సీతానగరం, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్

మండలంలోని తామరకంటి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో పి త్రివిక్రమారావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల మస్తరులన వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఉపాధి కూలీల పనులు నిర్ణయిత సమయం చేయాలని ఆయన అన్నారు ప్రతి ఒక్కరికి పని ఉంటుందని వేతన దారులకు పని కల్పించే విషయంలో ఆయా గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లకు కలవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఉపాధి సిబ్బంది ఉన్నారు

# రైతులంతా రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి .. ఏవో అవినాష్.



సీతానగరం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్.......

రైతులంతా ఆయా పంచాయతీ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ను చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ అన్నారు.మండలంలోని అంటి పేట.ఇప్పలవలస గ్రామాలలో సోమవారం రైతు భరోసా కేంద్రాల్లో పరిశీలించి అనంతరం మాట్లాడుతూ రైతులంతా వారి యొక్క వన్ బీ లు ఆధార్లతో రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు రిజిస్ట్రేషన్ లో పని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు ఈ రిజిస్ట్రేషన్ ద్వారా రైతులకు ఖరీఫ్ రబి సీజన్ పంటల వివరాలను నమోదు చేయడం జరుగుతుందని ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## సీతానగరంలో నిధులు వినియోగంపై
# సమాచారం ఇవ్వండి

**మండల పరిషత్ కు వచ్చిన నిధులు, వినియోగం, తీర్మానాలు సమావేశాల వివరాలు**
**నిధులు వినియోగంపై ఆర్టిఐ ద్వారా సమాచారం కోరిన బిజెపి విస్తారక్ రఘు చక్రవర్తి**

సీతానగరం, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్:



మండలంలో గతైదేలలో నిధుల వినియోగంపై సమాచారం ఇవ్వాలని బిజెపి విజయనగరం, పార్వతిపురం జిల్లాల బిజెపి విస్తారక్, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి కోరారు. సోమవారం సీతానగరం ఎంపీడీవో త్రివిక్రమ్ ను కలిసి ఆయన సమాచార హక్కు చట్టం ద్వారా ఐదేళ్ల కు సంబంధించిన నిధులు వినియోగానికి సంబంధించి సమాచారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సీతానగరం మండల పరిషత్ కార్యాలయానికి వివిధ గ్రాంట్లు పద్దుల కింద వచ్చిన నిధులు పూర్తి వివరాలు కోరినట్లు తెలిపారు. అలాగే వాటి వినియోగం ఆ మేరకు వాటి వినియోగం కోసం చేసిన తీర్మానాలు, సమావేశాలు పూర్తి వివరాలను ధ్రువీకరించి ఇవ్వాల్సిందిగా కోరామన్నారు. అలాగే ఉపాధి హామీ పథకం లో గత ఐదేళ్లలో సీతానగరం మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులు, జరిగిన పనులు చెల్లించిన బిల్లులు నిర్వహించిన మీటింగులు చేసిన తీర్మానాలు తదితరువాటి పూర్తి వివరాలను పంచాయతీ వారీగా ధ్రువీకరించి ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా కోరినట్లు తెలిపారు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం నిధులు సీతానగరం మండలంలో అధికంగా దుర్వినియోగం అయినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అందుకే సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరినట్లు తెలిపారు. సమాచారం వచ్చిన వెంటనే తదుపరి చర్యలకు ఉపక్రమిస్తామన్నారు.

# మినిస్టీరియల్ సిబ్బందితో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం.




అనకాపల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

జిల్లా పోలీస్ కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బందితో సోమవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు కార్యాలయం సంబంధించిన విభాగాల వారీగా (సెక్షన్ వైస్) సమీక్ష చేపట్టి, ఉద్యోగుల పనితీరు, సేవల నిర్వహణ, అలాగే విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక అంశాలను చర్చించారు. పోలీసు సిబ్బంది అభివృద్ధి, వృత్తి పరమైన శిక్షణ, సంక్షేమ పథకాలు, అలాగే వారి సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఉద్యోగుల్లో స్ఫూర్తిని పెంచేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, పోలీస్ సిబ్బందికి మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు తగిన మార్గదర్శకాలను ఇచ్చారు. నూతన విధానాలు, సాంకేతికత వినియోగం, కార్యాలయంను మరింత సమర్థంగా మార్చే విధంగా పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. జిల్లా పోలీస్ సిబ్బందికి మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఏ.వో ఏ.రామ్ కుమార్, సెక్షన్ సూపరింటెండెంట్ లు కె.వి.వరలక్ష్మి, పి.శేషు, ఎన్.వి.గిరిబాబు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనలో కూటమి ప్రభుత్వం వైఫల్యం

## ప్రజల భాగస్వామ్యం లేకుండా గంజాయి నిర్మూలించడం అసాధ్యం,

**కే కోటపాడు ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్)**

గంజాయి నిర్మూలనలో కూటమి ప్రభుత్వం వైఫల్యం ప్రజలు బాగస్వామ్యం లేకుండా గంజాయి నిర్మూలించడం అసాధ్యమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు.సోమవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు. అనంతరం అయిన మాట్లాడారు. విశాఖ సెంట్రల్ జైలు కెపాసిటీ సుమారుగా 1300 మంది కాగా, అక్కడ 2000 మంది. ఖైదీలు ఉన్నారు. అందులో 1200 మంది పైబడి గంజాయి కేసుల్లో అరెస్టుయిన అమాయక గిరిజనులే.ఉన్నారు దీనిని బట్టే గంజాయిని ఏ స్థాయిలో పండించి ఇతర ప్రాంతాలకు రవాణా. చేస్తున్నారో అర్ధమౌ తుంది.ఈకాలంలో ఆంధ్ర రాష్ట్రంలో గంజాయి అంశం ప్రధాన ఎజెండాగా ముందు కొచ్చింది.సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి గంజాయి పై ఉక్కు పాదం మోపు తామని ప్రకటించారు కాని ఇది అమలుకు నోచుకోవడం లేదు ఎన్నికల అనంతరం గంజాయి మీద యుద్ధం పేరుతో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ప్రకటించింది. ఏజెన్సీలో పెద్ద ఎత్తున గంజాయి తోటలు నరికి కుప్పలు వేసి తగల.బెట్టి నట్లు ప్రచారం చేసారు, తరువాత ఆ విషయాన్నే విస్మరించారు నేటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికను పక్కాగా అమలు చేసి గంజాయిని నియంత్రించే విధంగా కార్యాచరణ ఉండాలి.మాదక ద్రవ్యాల మత్తుకు యువత బానిస అవుతోంది. దీనిని నిర్మూ లించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.స్వయానా కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2022 డిసెంబర్లో ఇదే విషయాన్ని ప్రకటించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ఏకోన్ముఖంగా మాదక ద్రవ్యాలను నియంత్రించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు దానికి కావాల్సిన ప్రణాళికను సిద్ధం చేసి ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా నియంత్రణ చేయవచ్చు డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి.మాదక ద్రవ్యాల ముఠాలు అంతర్ రాష్ట్రాలకు సంబంధించినవి. పాలకుల ఉదాసీనత కారణంగా అవి తమ పనులను యధేచ్ఛగా చేసుకు పోతున్నాయి.కట్టడి చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరించక పోవడంతో వాటి వ్యాపార సామ్రాజ్య విస్తరణకు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. గంజాయి పంటను ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో పండిస్తున్నారు. అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాలు విత్తనాల సప్లయి, పెట్టు బడులు, వ్యాపారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. పాలకులు చిత్త శుద్ధితో, గిరిజన ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టడం సాధ్యమౌతుంది. గంజాయి సమస్య సామాజిక సమస్య. దీని మూలంగా అమాయక గిరిజనులు తమ బంగారు భవిష్యత్ను నాశనం చేసు కుంటున్నారు. ప్రశాంత మైన ఏజెన్సీ ప్రాంతంలో ఎందుకు గంజాయి వైపు వెళు తున్నారు? ఒక వైపున గిరిజన ప్రాంతంలో పండిస్తున్న కాఫీ పంటను జాతీయ,అంతర్జాతీయ సంస్థలు కీర్తిస్తున్నాయి.మరొకవైపు ప్రకృతి వ్యవసాయానికి ఈప్రాంతం కేంద్ర బిందువుగా వుండేది. ఇక్కడ



మిరియాలు, పసుపు, అపరాలు,వలెసలు వంటివి పండించుకొని జీవించేవారు. అలాంటి ప్రశాంతమైన ప్రాంతంలో అమాయక గిరిజనులు సాగు చేస్తున్న గంజాయి వైపు ఎందుకు వెళ్తున్నారో కారణాలు విశ్లేషించాలి.ఏజెన్సీలో ప్రతి ఏడాది గంజాయి సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. సుమారు 20 వేల ఎకరాలలో గంజాయి సాగు అవుతున్నదని అధికారులు చెబుతున్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బులు సంపా దించ వచ్చున్న ఆశ చూపి అటు వైపు మళ్ళించడం జరుగు తున్నది.వేల ఎకరాల సాగుకు పెట్టుబడులు ఎక్కడి నుండి వస్తున్నాయన్నది పెద్ద ప్రశ్న గంజాయి పౌడర్, లిక్విడ్, చాక్లెట్ రూపంలో అమ్ముడవుతున్నది.గంజాయిని గిరిజనుల దగ్గర తక్కువ ధరలకు కొనుగోలు చేసి వ్యాపారులు కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్నారు. గంజాయి అమ్మకాల్లో గిరిజన యువతను ఉపయోగించుకుంటున్నారు. డబ్బుకు ఆశపడి నిరుద్యోగ యువత పోలీసులకు అడ్డంగా దొరికి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.పోర్టు,రైల్వే, బస్సు, కారు, మోటారు బైక్ల మీద రవాణా అవుతున్నాయి. పుట్టిన రోజు వేడుకల నుండి పబ్బుల వరకు ఈ మహమ్మారి విస్తరించింది. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు దీనికి బానిసల వుతున్నారు. వీటిని రవాణా చేసే విలాసవంతమైన వాహనాల నుండి సాధారణ వాహనాల వరకు సీజ్ చేయడంతో అవి పోలీస్ స్టేషన్లులో మగ్గుతున్నాయి. చివరికి అంతర్ రాష్ట్ర ముఠాల మధ్య తుపాకీ కాల్పులు జరిగిన ఉదంతాలు కూడా ఉన్నాయి.దాదాపు 35 వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుంతోందని అంచనా, ఎకరాకు 4000 మొక్కలు వేస్తే 1000 కిలో గంజాయి వస్తోంది. రూ. 5 లక్షల పెట్టుబడి పెడితే రూ.50 లక్షలు వరకు లాభాలు వస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.1961లో నార్కోటిక్ డ్రగ్స్ పై జరిగిన సమావేశంలో భారత ప్రభుత్వం కూడా గంజాయి పంట సాగును కూడా ఒక నేరంగా చూడాలని పేర్కొంది. అందులో భాగంగానే 1985 లో హెరాయిన్, కొకైన్, గంజాయి పంటలను మాదక ద్రవ్య నియంత్రణ చట్టం పరిధి లోకి (ఎన్ఎపిఎస్) తీసుకొచ్చారు. ఉత్పత్తి, రవాణా, అమ్మకం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 20 ప్రకారం అక్రమంగా సాగు చేస్తే 10 సంవత్సరాలు కఠిన కారగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి. ఈమాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం సాధారణ గిరిజనులకు తెలియక పోవడంతో ఆచట్టంలో అనేక సెక్షన్లను ఉపయోగించి అమాయక గిరిజనులు జైలు పాలౌతున్నారు. డబ్బు ఉన్న బడా బాబులు మాత్రం హైకోర్టుకి వెళ్ళి బెయిల్ తీసుకొని దర్జాగా తిరుగుతున్నారు.ఇదే వ్యాపారులో స్థిర పడి విస్తరి స్తున్నవారు కూడా ఉన్నారు. దేశంలో ఒక్క ఉత్తరాఖండ్లో మాత్రమే గంజాయిని ప్రభుత్వ షరతులతో సాగు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్, జమ్ము కాశ్మీర్, మణిపూర్ రాష్ట్రాల్లో పరిశోధన అవసరాల కోసం స్వల్ప విస్తీర్ణంలో గంజాయి సాగుకు అను మతులున్నాయి. ఏ అనుమతులు లేని ఆంధ్ర రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగు జరుగుతు స్నదంటే వ్యాపారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ యంత్రాంగం మద్దతుతోనే సాధ్యమని ప్రజల్లో గట్టి నమ్మకం. ఇది ఒక్క రోజులో అయింది కాదు.సంవత్సరాల తరబడి ప్రభుత్వాలు ఉదాసీనంగా వుండం వలన వేలాది ఎకరాలకు గంజాయి విస్తరించింది. ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛం దంగా గంజాయి సాగుని అరికట్టాలి.సమగ్ర దృక్పధంతో ప్రజల సంపూర్ణ భాగ స్వామ్యం తోనే గంజాయి సాగు నియంత్రణ సాధ్యం. ప్రభుత్వం గతంలో ప్రకటించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి. గంజాయి పంటలు లేకుండా చేయాలంటే ప్రభుత్వం ప్రకటించిన కార్యాచరణలో అమాయక గిరిజనులను సంపూర్ణ భాగస్వాములను చేయాలి. గంజాయి పండిస్తున్న చోట ప్రత్యామ్నాయ వంటల వైపు ప్రజలను మళ్లించాలి. సాగుకు కావాల్సిన విత్తనాలు ఇవ్వాలి. పంటలకు నీరు అందించాలి. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. ఇవి జరగాలంటే ముందుగా ప్రభుత్వ విధానాలలో మార్పు రావాలి,దీంతో పాటు గ్రామ స్థాయిలో వ్యవసాయ, హార్టీ కల్చర్, సెరికల్చర్ వంటి శాఖల న్నింటిని అనుసంధానం చేయాలి. యువతకు ఉపాధి మార్గాలు కల్పించాలి. ప్రత్యేకంగా స్కిల్ డవలాప్ మేంటు సంస్థలు పెట్టాలి దీనిని ప్రత్యేక సామాజిక అంశంగా తీసుకొని చిత్త.శుద్ధితో వ్యవహరిస్తే పరిష్కార మార్గాలు లభిస్తాయి దీనికి తోడు ప్రజలు బాగస్వమ్య చేయడం ద్వారానే ఇది సాద్యమౌతుంది ఆ దిశగా ప్రభుత్వ ఆలోచన చేయాలి,అలాకాకుండా గంజాయి పై ఉక్క పాదం మోపుతామని పాలకులు చేప్పడంలో అర్థం కాలేదని గంజాయి నిర్మూలించడం ప్రభుత్వ పూర్తిగా వైఫల్యం చేందిందని వెంకన్న స్పష్టం చేసారు,

## బహిరంగ మద్యపానంపై పోలీసుల దాడులు.

**ఒకే రోజు 25 మందిపై కేసులు నమోదు. - ట్రైనీ డీఎస్పీ కృష్ణ చైతన్య**



**అనకాపల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**

టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రైనీ డీఎస్పీ ఎంవీ కృష్ణ చైతన్య, టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ డీ.ఈశ్వరరావు ఆధ్వర్యంలో అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాలు వద్ద, వివిధ ధాబాల వద్ద, ఇతర ప్రాంతాల్లో ఆదివారం దాడులు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న సుమారు 25 మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా దాబాలు ఉన్న ప్రదేశాలలో ఎక్కువగా బహిరంగముగా మద్యం సేవిస్తునట్లు దృష్టికి వచ్చినట్లు, ఆయా ప్రదేశాలపై నిఘా ఉంచామని, ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్టు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## ఆర్ధిక పరిస్థితులు బాగాలేక కోనేరు విక్రయించారు..



**రామభద్రపురం మేజర్. న్యూస్**

కొట్టక్కి రెవెన్యూ పరిధిలో జాతీయ రహదారి పక్కన ఉన్న కోనేరు పక్క జిరాయితి అని ఆ కోనేరు వారసులైన కాంద్రేగుల బలరాము అన్నారు. బుధవారం ఆ కోనేరు వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్వే నెంబరు 431 .5 లో 92 సెంట్లు విస్తీర్ణం లో మా పూర్వీకులు తమ సొంత అవసరాల కొరకు చిన్న బందలాగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఆ బంధ తమ ఆధీనంలోనే ఉందని అన్నారు. ఇటీవల మా ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఆ బంధను వేరే వ్యక్తులకు చట్టబద్ధంగా అమ్ముకోవడం జరిగిందని అన్నారు. కొంతమంది వ్యక్తులు వార్వలేక ఆ బంద పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రసారం చేస్తున్నారని అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆ బంధ డి పట్టా భూమి గానీ పోరంబోకు భూమి కాదని అన్నారు. ఎవరికైనా అనుమానం ఉంటే తమ వద్ద ఆ భూమికి సంబంధించిన అన్ని రికార్డులు అందుబాటులో ఉన్నాయని కావలిస్తే పరిశీలించుకోవచ్చని అన్నారు. తాసిల్దార్ వివరణ కొట్టక్కి రెవెన్యూ పరిధిలో 431 .5 ఉన్న కోనేరు కాంద్రేగుల సన్యాసమ్మ పేరుతో రెవెన్యూ రికార్డుల్లో నమోదయి ఉందని అన్నారు. ఆ కోనేరు పక్క జిరాయితీ భూమి ఉన్నారు. 92 సెంట్లు ఎటువంటి పోరంబోకు గాని డిపట్టా గాని లేదని అన్నారు.

## హామీలు అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్లు ధర్నా



**భీమునిపట్నం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :**

గత ప్రభుత్వ హయంలో తాము జరిపిన సుదీర్ఘ పోరాటం సందర్భంగా నూ, ఆ తర్వాత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐ టి యు ) భీమిలి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమ వారం స్థానిక ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్లు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా నాయకులు పి. మణి మాట్లాడుతూ, 2019 నుంచి ఈ నాటి వరకు అంగన్వాడీ కార్మికుల జీతాలు పెరగలేదని అన్నారు. కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, గ్రా డ్యూ టి అమలు చేయాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్పు చేయాలన్నారు. సాధికారత సర్వే లో ప్రభుత్వ ఉద్యోగులు అన్న పదాన్ని తొలగించాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీ లకు అమలు చేయాలని కోరారు ప్రీ స్కూల్ బలోపేతం చేయాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం వేళల్లో స్నాక్స్ ఇవ్వాలని కోరారు.అనంతరం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం శ్రీదేవికి యూనియన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ భీమిలి ప్రాజెక్ట్ గౌరవా ధ్యక్షులు,ఆర్.వెంకట లక్ష్మి, అధ్యక్షులు ఎం శ్రీదేవి, కార్యదర్శి కె. లక్ష్మి, జిల్లా కోశాధికారి కె. పద్మా వతి, 11 సెక్టార్ల లీడర్లు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ పరిధిలోని భీమిలి అర్బన్, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల అంగన్వాడీ వర్కర్లు పెద్ద ఎత్తున ధర్నా లో పాల్గొన్నారు.

## రీజనల్ పిఎఫ్ కమిషనర్ పవన్ జాస్తిని కలిసి వినతిపత్రం ఇచ్చిన చిట్టివలస జ్యూట్ మిల్లు కార్మికులు



**భీమునిపట్నం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :**

చిట్టివలస జ్యూట్ మిల్లు కార్మికుల సమస్య లపై కలిసి మా ట్లాడిన మీదట పెన్షన్లు త్వరగా చేయ డానికి, సి. జె. ఏం. రామ్ కుమారి కి ఆన్లైన్ ప్రాసెస్ చేయమ న్నార%శీ%ట మేనేజ్మెంట్ వారు వలనే జాప్యం జరుగుతుందని పి. ఎఫ్. ఆఫీసులో తెలియజేశారు. నేమ్ చేంజింగ్ విష యంలో పూర్తిగా యాజమాన్యం వారు వచ్చినప్పుడు రీజనల్ పిఎఫ్ కమిషనర్ కమిషనర్ పవన్ జాస్తి సి. జె. ఏం.యాజమాన్యం వారి తో మాట్లాడినతర్వాత దీనిపై ఏమైనా చెప్పగలనుఅన్నారు, ముందుగా ఎటువంటి హామీ ఇవ్వలేనని చెప్పారు. పి. ఎఫ్.సొమ్ము చాలాకాలం నుండికార్మికులకు అందట%శీ% లేదు అనగానే, యాజమాన్యం వారు సరైన పత్రాలు సమర్పించలేదు అనడం జరిగింది. రీజనల్ కమిషనర్ గారిని కలిసిన వారిలో కాంగ్రెస్ కార్మిక సంఘం నుండి వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పలరెడ్డి, జనరల్ సెక్రెటరీ ఏం.ఆదినారాయణ, ఎ.ఐ.టి.యు.సి. ను%శీ%డి ఆఫీస్ బ్యాలెన్స్ కె.రాంబాబు, ఏం.అప్పలరాజు ఉన్నారు.

## నూజివీడు సీడ్స్ విన్నర్ విత్తనాలు నకిలీవి.!

**గ్రీవెన్స్ లో నకిలీ జొన్న విత్తనాలపై జె.సి కి రైతులు పిర్యాదు.!**

**మెరకముడిదాం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్.**



మెరకముడిదాం మండలం లో నూజివీడు విన్నర్ మొక్క జొన్న నకిలీ విత్తనాల కలం బయలు దేరింది. నూజివీడు విన్నర్ ఎన్.ఎం.హెచ్ 8352 విత్తనాల వేసిన రైతులు నకిలీ విత్తనాల తో చెల్లాపురం గ్రామ రైతులు మీసాల.వెంకటప్పల నాయుడు, మీసాల రమేష్, ఆల్తి రాము, సాసుబిల్లి స్వామి నాయుడు, రెడ్డి. రమేష్ ఆల్తి. బుచ్చినాయుడు, రెడ్డి. శ్రీరాములు మోసపోయామని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. వేసిన పంట ఏపుగా పెరిగిన అందులోని అందులో గింజలు లేవనీ ఈ విత్తనాలు వేసి ఆర్థికంగా నష్టపోయామని రైతులు ఫోటోలు చూపించి జె సి కి మొరపెట్టుకున్నారు. రైతుల పిర్యాదుకు మేరకు స్పందించిన జె.సి జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ వారికి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. నకిలీ మొక్క జొన్న పంట ఫోటోలను జిల్లా రైతు సంఘం కార్యదర్శి బుద్ధరాజు. రాంబాబుతో కలిసి గ్రేవెన్స్ లో రైతులు పిర్యాదు చేసారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పల్లెనిద్ర.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్).**

గుమ్మలక్ష్మీపురం మండలం, దుమ్మంగి పంచాయితీ, కోరడగూడ గ్రామంలో పల్లె నిద్ర చేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక సమాచార హక్కు చట్టం 2005 వినియోగంలో జిల్లా కన్వీనర్ పాలక సుధీర్ కుమార్, భారత రాజ్యాంగం పై గ్రామ సభలు, సమాచార హక్కు చట్టం గుర్చి గ్రామ ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ మేరకు గ్రామంలో మొక్కలు నాటడం, మరియు రోడ్డుకి ఇరు వైపూల పిచ్చిమొక్కలు గ్రామ ప్రజలతో కలిసి తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమములో పీసా చట్టం ఉపాధ్యక్షులు కద్రక సుధా, బీఎస్పీ నియోజకవర్గం కార్యకర్త తాడంగి మిన్నరావు, స్కూల్ చైర్మన్ తోయక సోమేశ్వరరావు మరియు యువత, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



## ముందస్తు కొలతలు ఇచ్చి వేతనదారులతో పనులు చేయించాలి

**ఉపాధిహామీ పథకం ప్రోగ్రాం అధికారి జి పైడితల్లి వెల్లడి**

**వేతనదారులకు తగు సూచనలు అందజేసిన ఎంపీడీవో పైడితల్లి...**

**వేతన దారుల మస్తర్లు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి...**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి17, మేజర్ న్యూస్:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారుల కు సాంకేతిక సహాయకులు ముంద స్తు కొలతలు ఇచ్చి పనులు చేయిం చాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు,బురద వెంకటాపురం,గ్రామాల్లో జరుగు తున్న ఉపాధిహామీ పథకం పను లను సోమవారం పరిశీలించారు. ఈసందర్భముగా పనుల్లో పాల్గొన్న వేతనదారులకు సంబంధించిన మస్తర్లును పరిశీలించడంతో పాటు తగు సూచనలు సలహాలను అంద జేశారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ మస్తర్లు నిర్వహణ, పనులకు వచ్చే వేతనదారుల హాజరును ఎన్ ఎం ఎస్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు ఉదయం, సాయం కాలం పనుల్లో పాల్గొనాలని పేర్కొ న్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పనులు జరిగిన ప్రదేశంలో స్థానికంగా లభ్య మైన వనరులను సమకూర్చుకుని టెంట్ లను వేసుకోవాలని పేర్కొ న్నారు.ఈపరిశీలనలో క్షేత్ర సహా యకులు తెర్లి చిన్నమ్మలు తదితరు లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి.

**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్:-**

పార్వతిపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేకరిపై దాడి చేసిన టిడిపి మండల అధ్యక్షుడుపై చర్యలు తీసుకోవాలని ఏపీయుడబ్ల్యూజే మండల అధ్యక్షులు ఎం ఈసుబాబు, ఏపీడబ్ల్యుజేఎఫ్ మండల అధ్యక్షుడు ఏం స్వామి డిమాండ్ చేశారు. సోమవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వాస్తవాలను బయటపెట్టిన జర్నలిస్టులపై దాడి చేయడం సరికాదని తీవ్రంగా ఖండించారు. తక్షణమే దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు ఎస్ కోటేశ్వరరావు, ఎస్ గోపాల్,జగదీష్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ అమలుకు కృషి



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:-**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు సీపీఎస్ అమలుకు పీఆర్టీయూ వెన్నంటిగా ఉంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు స్పష్టం చేశారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ఆశ్రమ, కేజీబీవీల్లో విస్తత ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడ్లారు. జీపీఎస్ కొనసాగింపుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఇన్సురెన్స్ కల్పించి వైద్యం ఉపాధ్యాయులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయులకు 15రోజుల సాదారణ సెలవులపై స్పష్టతనిచ్చి అమలయ్యేలా చూస్తామన్నారు. ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ పరిజ్ఞానం పూర్తిస్థాయిలో అందించేందుకు ఆపరేటర్ల నియమకాలకు చర్యలు చేపట్టి ఉన్నత చదువులకు కృషి చేస్తామని అన్నారు. పీఆర్సీ బాకాయిల చెల్లింపులు, పీఆర్సీ పక్కగా అమలయ్యేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గిరి, అప్పలరాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గోపినాథ్, రాష్ట్ర కౌన్సిలర్ గెన్ను, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు, కార్యదర్శి లక్ష్మయ్య, రాంప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



**సీతంపేట/పాలకొండ ఫిబ్రవరి 17మేజర్ న్యూస్.....**

:ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రీ సర్వే కార్యక్రమం పక్కాగా జరగాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక అధికారులను ఆదేశించారు. సోమవారం సీతంపేట, పాలకొండ మండలాలోని తహసీల్దారు కార్యాలయాలను పాలకొండ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలొని రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి సంబంధించిన రికార్డులను భద్రపరిచే విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సూచించారు. రీ సర్వేలో ఎటువంటి అవకతవకలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రికార్డులను, కంప్యూటర్ గదులను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై తహశీల్దార్‌లతో చర్చించారు. చౌక్ డిపోలకు సక్రమంగా బియ్యాన్ని సరఫరా చేయాలని స్టాక్ పాయింట్ అధికారిని జెసి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీతంపేట , పాలకొండ తాహసీల్దార్లు మురళి.అప్పలరాజు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూజివీడు విన్నర్ విత్తనాలు పై గ్రీవెన్స్‌లో పిర్యాదు.!

### నకిలీ మొక్క జొన్న విత్తనాలని జె.సి కి పిర్యాదు చేసిన రైతులు.!

**మెరకముడిదాం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్.**



మెరకముడిదాం మండలం లో నూజివీడు విన్నర్ మొక్క జొన్న నకిలీ విత్తనాల పేరుతో కల కలం బయలు దేరింది. నూజివీడు విన్నర్ ఎన్.ఎం.హెచ్ 8352 విత్తనాల వేసిన విత్తనాల తో చెల్లాపురం గ్రామ రైతులు మీసాల.వెంకటప్పల నాయుడు, మీసాల రమేష్, ఆల్తి రాము, సాసుబిల్లి స్వామి నాయుడు, రెడ్డి. రమేష్ ఆల్తి. బుచ్చినాయుడు, రెడ్డి. శ్రీరాములు మోసపోయామని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. వేసిన పంట ఏపుగా పెరిగిన అందులోని అందులో గింజలు లేవనీ ఈ విత్తనాలు వేసి ఆర్థికంగా నష్టపోయామని రైతులు ఫోటోలు చూపించి జె. సి కి మొరపెట్టుకున్నారు. రైతుల పిర్యాదుకు మేరకు స్పందించిన జె.సి జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ వారికి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. నకిలీ మొక్క జొన్న పంట ఫోటోలను జిల్లా రైతు సంఘం కార్యదర్శి బుద్ధరాజు. రాంబాబుతో కలిసి గ్రేవెన్స్ లో రైతులు పిర్యాదు చేసారు.

## కేజీబీవీ విద్యార్థులకు నాప్కిన్స్ వితరణ.!

### బాలమిత్ర ఫౌండేషన్ ను అభినందించిన ప్రిన్సిపాల్ గౌస్యా బేగం.!



**మెరకముడిదాం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్**

మెరకముడిదాం కస్తూరి బా బాలికల పాఠశాల విద్యార్ధినిలకు కు సోమవారం హైదరాబాద్ బాలమిత్ర ఫౌండేషన్ వారు సానిటరీ నాప్కిన్స్ ఉచితముగా అందించారు. పాఠశాలలో 150 మంది విద్యార్థులకు వీటిని అందించారు. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సానిటరీ నాప్కిన్స్ అందించడం ఆనందదాయకంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్యా బేగం మరియు తోటి ఉద్యోగులు హైదరాబాద్ బాలమిత్ర ఫౌండేషన్ వారిని అభినందించి, వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్లో ద్వితీయ భాష తెలుగును మార్చకూడదు.

### భవిష్యత్తులో తెలుగు భాష మనుగడ ప్రశ్నార్థకంగా మారగలదు.

### పలువురు తెలుగు అధ్యాపకుల ఆవేదన.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 17, (మేజర్ న్యూస్).**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్య-సంస్కరణల్లో భాగంగా తప్పనిసరిగా చదవాల్సిన ద్వితీయ భాష (తెలుగు)ను ఐచ్చిక సబ్జెక్ట్ గా మార్చేందుకు చేస్తున్న ప్రయత్నం ఎంతో మనోవేదనకు గురిచేసిందని, ఇది భవిష్యత్తులో తెలుగు భాష మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు తెలుగు అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాలల్లో తప్పని సరిగా నేర్చుకోవాల్సిన ద్వితీయ భాషను ఐచ్చికం చేయడం వలన భవిష్యత్ లో తెలుగు భాష మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. భాషలు (సాహిత్యం ) జాతి కి వ్యక్తిత్వం పెంపొందించి, సమాజాన్ని సంస్కరిస్తాయని, విచక్షణ జ్ఞానం పెంపొందిస్తాయన్నారు. మెరుగైన సమాజం నిర్మించేందుకు ప్రాంతీయ భాషలు తోడ్పడతాయన్నారు. ఇంటర్మీడియట్ విద్య వ్యవస్థలో తీసుకురాబోతున్న సంస్కరణల నేపథ్యంలో భాషల యొక్క మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.ఉన్నత విద్యలో భాషల అధ్యయనం కనుమరుగు అయినా మనం ఆశ్చర్యపోనవసరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విజ్ఞులు, పెద్దలు అందరూ భాషల సంరక్షణకు కృషి చేయగలరని,మనం చూపే చిన్న నిర్లక్ష్యమే భాషల కనుమరుగుకు కారణం కావచ్చన్నారు. మన రాష్ట్రంలో తెలుగు భాష ను ఐచ్ఛికం చేయడం అంటే తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బకొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న విజ్ఞులు, మేధావులు, రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగు భాషా కోవిదులు, పండితులు, తెలుగు భాష ప్రావీణ్యతను కాపాడి రాష్ట్రంలో తెలుగు భాష మనుగడను ఉండేటట్లు చేస్తారని కోరారు.

## ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ లు.





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్).**

మండలంలో ఉన్న పలు ఏయిడెడ్ ఎలిమెంటరీ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి బి. చంద్రశేఖర్, బిడ్డిక బీముడు లు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న ద్రవ్య సహాయక ప్రాథమిక పాఠశాలలను తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, ఆన్లైన్లో విద్యార్థుల సంఖ్య(యు డైస్) సమానంగా ఉండేటట్లు చూసామని అన్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పాఠశాలలో విద్యార్థులకు సరిపడా మౌలిక వసతులు ఉన్నాయా లేదా అని ఆరా తీశామని అన్నారు. అంతేకాకుండా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మరుగుదొడ్ల సౌకర్యం, మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉందో పరిశీలించామని అన్నారు. విద్యార్థుల అభ్యసన అంశాలను పరిశీలించామని తెలిపారు. తాము పరిశీలించిన అంశాలను తమ ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈయన వెంట పాఠశాల మానేజర్ బేత కృష్ణమూర్తి నాయుడు, హెచ్ ఎం కుమారస్వామి వాలంటీర్లు సునీత ప్రశాంతి సిఆర్ఎంటి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

## ఉపాధిహామీ చట్టానికి విరుద్ధంగా వెండర్ విధానం ద్వారా పనులు చేయించడం. పంచాయతీ సర్పంచ్లు హక్కులను కాలరాయడమే

**జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు**





**పార్వతీపురం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :**

వెండర్ విధానం కి విరుద్ధంగా ఇటీవల హై కోర్టు ఇచ్చిన తీర్పు కాపీలను జతపరిచి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించిన సర్పంచ్లు పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో గల మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు క్యాంప్ కార్యాలయంలో నేడు నియోజకవర్గ పరిధిలో గల సర్పంచ్లుతో పాటు మన్యం జిల్లా పరిధిలో గల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వైసిపి ముఖ్య నాయకులతో కలిసి జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అధ్యక్షతన మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సమక్షంలో ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ప్రధానంగా ఉపాధిహామీ 2005 చట్టానికి విరుద్ధంగా గ్రామములో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాలు సర్పంచులకు తెలియకుండా వారి తీర్మానాలు లేకుండా వెండర్ విధానం ద్వారా కూటమి ప్రభుత్వం నాయకులు వారికి నచ్చిన వారికి ఇచ్చి పనులు చేపట్టడం ద్వారా సర్పంచ్ల హక్కులను కాలరాయడమే కాకుండా చట్టానికి విరుద్ధంగా నేడు గ్రామాలలో పనులు చేపట్టి సర్పంచలను తీవ్రంగా అవమాన పరచడాన్ని ఖండిస్తూ పార్టీ అధిష్టానం సూచనల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు సారథ్యంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు సమక్షంలో చర్చించి సర్పంచ్లు హక్కులను కాపాడాలని వారి ద్వారా పనులు జరగాలి అని అందుకు ఇటీవల హై కోర్టు సహితం అనుకూలంగా ఇచ్చిన తీర్పు కాపీలను జతపరిచి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించుకుని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ని అందరూ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందచేస్తూ జిల్లా జరుగుతున్న ఉపాధి హామీ పనులు చట్టానికి విరుద్ధంగా సర్పంచ్లు హక్కులను కాదని వెండర్ విధానం ద్వారా పనులు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన దృష్టికి తీసుకువెళ్లి సర్పంచలకు న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగినది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ట్రాఫిక్ డివిజన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి



**ఆనందపురం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్**

ఆనందపురం మండలం శొంఠ్యం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎన్.ఎస్.ఆర్.ఐ.టి ) లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన మరియు యువత తెలుసుకోవలసిన మరియు జాగ్రత్తగా ఉండవలసిన అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఆనందపురం రీజియన్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సాయి ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసు నాయుడు మాట్లాడుతూ మత్తుపదార్థాలకు యువత ఎక్కువగా బానిసలు అయ్యే ప్రమాదం ఉందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వివరిస్తూ అలాంటి వారికి గరిష్టం గా శిక్షలు పడే అవకాశం ఉందని అందువల్ల యువత భవిష్యత్తు ప్రణాళికలు మరియు లక్ష్యాల పై ఆలోచించాలని వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు డా. ఎస్. శంభు ప్రసాద్, ప్రిన్సిపాల్, డా . పి.ఎస్.రాజు, చీఫ్ మేనేజింగ్ ఆఫీసర్, పి ఓ హరగోపాల్, ఇతర ఆధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని ముఖ్య అతిధులను సత్కరించటం జరిగింది

## కశింకోట స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.





**కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**

కశింకోట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను సూచనలు చేశారు. సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాను నియంత్రించేందుకు, తాళ్లపాలెం జంక్షన్ లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇతర రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, ప్రధాన కూడళ్ల వద్ద, ఇతర కీలక ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రౌడీ షీటర్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి పగలు గస్తీని మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కశింకోట పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ఓ, ఇన్‌స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు, ఎస్సై మనోజ్ కుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గొలుగొండ గురుకులంలో 20 25u 20 26 విద్యా సంవత్సరమునకుప్రవేశాలకు దరఖాస్తులు

**గొలుగొండ మండలం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్**



గొలుగొండ డా. బీఆర్ అంబేద్కర్ గురుకులో పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్ మొదటి 20 25u20 26 సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ ఎం.కోటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కు బైపిసి 40.. ఎంపీసీ 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపల్ తెలియపరిచారు ఈసందర్బంగా అయన మాట్లాడుతూ.. వచ్చే నెల 6వ తేదీలోపు ఆన్లైన్ విధానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కృషి కోరారు. పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గొలుగొండ మండలంలో గురుకుల విద్యాలయంలో ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టి బీసీ పేద విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం అని ప్రిన్సిపల్ తెలియజేశారు సెల్ఫోన్ సాంస్కృతికి దూరంగా క్రమశిక్షణ ఆత్మ ధైర్యం మంచి ఆరోగ్యం మరియు మంచి జీవనశైలి అలపర్చుకోవడానికి ఇది ఒక మంచి వేదిక భావించవచ్చు అని ప్రిన్సిపల్ కోటేశ్వరరావు తెలిపారు

# జబర్దస్త్ సత్తిపండు కుమారుని పెళ్లి వేడుకల్లో జబర్దస్త్ టీం సభ్యులు



మునగపాక ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్,

జబర్దస్త్ టీం సభ్యుడు, సినీ ఆర్టిస్ట్ సత్తిపండు కుమారునికి వివాహ వేడుకలో జబర్దస్త్ టీం సభ్యులు, సినిమా యాక్టర్స్ వివాహ వేడుకల్లో సినీ అభిమానులకు, ప్రజలకు కొనువిందు చేశారు, సత్తిపండు కుమారునికి మునగపాక గ్రామానికి చెందిన ఎస్సై ఏ పోలి సన్యాసిరావు కుమార్తెను ఇచ్చి ఘనంగా వివాహం నిర్వహించారు, అయితే ఈ వివాహ మహోత్సవానికి రాజకీయ ప్రముఖ నాయకులు, సినిమా యాక్టర్స్, జబర్దస్త్ టీం సభ్యులు, వివాహానికి వచ్చిన బంధుమిత్రులతో సరదాగా గడిపారు, ఎప్పుడూ హైదరాబాద్ కి పరిమితమయ్యే సినిమా బృందం మన అనకాపల్లి లో వివాహ వేడుకలలో అభిమానులకి, సెల్ఫీలతో, ఆటోగ్రాఫ్లతో, మరియు జబర్దస్త్ కిట్లతో వివాహానికి వచ్చిన బంధువులను ఆనందపజేశారు, జబర్దస్త్ టీంలో చమ్మక్ చంద్ర టీంలో సత్తిపండుగా పేరుగాంచిన తుమ్మపాల వాస్తవ్యులు పీల నాగ సత్యనారాయణ( సత్తిపండు), సినిమా ఇండస్ట్రీలో స్థిరపడి కుమారుని వివాహానికి హైదరాబాదులో ఉండే సినిమా బృందాన్ని ప్రజలకు చాలా దగ్గరలో చూసి అవకాశం కల్పించిన సత్తిపండునకు అభినందనలు తెలియజేశారు, అందరికీ సుపరిచితుడైన జబర్దస్త్ అప్పి అప్పారావు అందరితో చలాకిగా జోకులు వేస్తూ అందర్నీ కడుపుబ్బ నవ్వించాడు,ముఖ్య అతిధులుగా కొణతాల రామకృష్ణ, పీల గోవింద సత్యనారాయణ, భీమరశెట్టి రాంకీ, మల్ల సురేంద్ర, మరియు పోలీస్ ఉన్నత శాఖ అధికారులు,జబర్దస్త్ టీం సభ్యులు, చమ్మక్ చంద్ర, శాంత కుమార్, ఆనంద్,ప్రసన్నకుమార్, వినోద్ ని, ఎఫ్ఎం బాబాయ్,తదితరులు పాల్గొన్నారు,

# పగటి పూట దొంగతనానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్.

**సాంకేతిక ఆధారాలు లేనిపటికి చాకచక్యంగా కేసును ఛేధించిన పోలీసులు. లి.**

**కేసు ప్రాపర్టీ మొత్తం17 1/2 తులాల బంగారు ఆభరణాలు రికవరీ.**

**కేసు చేధనలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి**





శ్రీకాకుళం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

గార మండలం శాలిహుండం గ్రామంలో ఇంట్లో బీరువాలో ఉం చిన బంగారాన్ని పట్టపగలు దొంగతనం చేసిన కేసులో జోగి రాజును పోలీసులు అరెస్టు చేసి పదిహేడున్నర తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో టౌన్ డీఎస్పీ సీహెచ్. వివేకానంద కేసు వివరాలు వెల్లడించారు. శాలిహుండం గ్రామానికి చెందిన ఆదినా రాయణకు సింగుపురం జంక్షన్ వద్ద పండ్ల దుకాణం ఉందని, రోజూ

భార్య ఊరజన రమణమ్మ కూడా అతనితో కలిసి దుకాణంకు వెళు తుండన్నారు. గత నెల 22న ఉదయం వారిద్దరూ దుకాణానికి వెళ్లా రని, రాత్రి 8.30 గంటలకు ఇంటికి వచ్చేసరికి బీరువాలో బంగారం నగలు చోరీకి గురయ్యాయని గుర్తించారన్నారు. బాధితురాలు గార పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. బాధితుల ఇంటి పక్కన జోగి రాజు నివసిస్తున్నాడని, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న జోగి రాజు అప్పులపాలయ్యాడన్నారు. గత నెల 22న రమణమ్మ ఇంట్లో లేదని నిర్ధారించుకుని, వెనుక నుంచి లోపలికి ప్రవేశించి దొంగ తనానికి పాల్పడ్డాడన్నారు. ఈనెల 16న దొంగతనం చేసిన బంగా రంలో ఆరు తులాలు తనఖా పెట్టడానికి బయలుదేరుతుండగా పోలీ సులు అదుపులోకి తీసుకున్నారన్నారు. చోరీ చేసిన మొత్తం బంగా రాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. సీఐ పైడపునాయుడు, గార ఎస్సై జనార్ధన్, వన్ టౌన్ ఎస్.ఐ ఎం. హరికృష్ణ, ఏ.ఎస్.ఐ. శ్రీనివాస రావు, పీసీలు సూరిబాబు, జగదీష్, రమణమూర్తి, బాలకృష్ణలను అభినందించారు.

## రీ సర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ జాహ్నవి



అనకాపల్లి ప్రతినిధి,(కశింకోట), ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:

రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జాయింటు కలెక్టరు కశింకోట మండలంలో పర్యటించారు. తీడ గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు. రీసర్వేలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, జాగ్రత్తగా చేయాలని తెలిపారు. సర్వే పనులు వేగవంతం చేయాలని, అదనపు సిబ్బందిని నియమించాలని తెలిపారు. అనంతరం పౌర సరఫరాల సంస్థకు చెందిన మండల స్టాకు పాయింటును పరిశీలించి, స్టాకును తనిఖీ చేసారు. గొడౌను, గొడౌను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ, జిల్లా మేనేజరు పి. జయంతి, సర్వే ఎ.డి. గోపాల్ రాజా, తహశీల్దారు ఎ. శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సాంప్రదాయ రుచులతో, నమ్మకాన్ని అందించండి.

**అంజయ్య మిక్సర్స్ నూతన షో రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే.**

నరసన్నపేట ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :



నరసన్నపేట పట్టణం పాత బస్టాండ్ వద్ద అంజయ్య మిక్చర్ ప్రోడక్ట్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కోటబొమ్మాళి మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరి వరప్రసాద్. సాంప్రదాయ రుచులను నాణ్యతతో పట్టణ ప్రజలకు అందించేందుకు నిర్వాహకుల కృషి చేయాలని, వ్యాపారంలో నమ్మకము ముఖ్యమైనదని, కొనుగోలుదారుల విశ్వాసాన్ని పొంది అభిరుచులకు అనుగుణంగా వ్యాపార నిర్వహణలో రాణించాలని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కోమటి రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, షాపు యజమాని జామి జస్వంత్, జామి వెంకటరావు రాష్ట్ర తెలుగుదేశం వాణిజ్య విభాగం సెక్రటరీ, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి రగ్బీ పోటీలలో దిబ్బిడి

**హైస్కూల్ విద్యార్థిని సత్తా**

**విద్యార్థిని అభినందించిన ప్రధానోపాధ్యాయులు సత్యారావు,వ్యాయమ ఉపాధ్యాయుడు కిరణ్**

బుచ్చెయ్యపేట, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :





మండలంలోని దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని శనివాడ యామిని అండర్ 15 విభాగంలో మహారాష్ట్రలో గ్వాలియర్ పట్టణంలో ఈనెల 12 నుండి 14 తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి రగ్బీ స్కూల్ గేమ్స్ పోటీలలో సత్తా చాటి విశేష ప్రతిభ కనబరిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సత్యారావు తెలిపారు.గత నెల జనవరిలో గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి జాతియ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. జాతీయ స్థాయి జట్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఉత్తరాంధ్రలో అనకాపల్లి జిల్లా నుంచి దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శనివాడ యామిని ఒక్కరి మాత్రమే ఎంపిక కావడం విశేషం అన్నారు.ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో విద్యార్థిని శనివాడ యామినిని ప్రధానోపాధ్యాయులు సత్యారావు,వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కిరణ్ శాలువాలతో సన్మానించి పూల బొకేలతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు సత్యారావు మాట్లాడుతూ పాఠశాల నుంచి రగ్బీ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కి శిక్షణను ఇచ్చిన వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కిరణ్ ను అభినందించారు. జాతీయ స్థాయిలోనూ పాల్గొని ప్రతిభ కనబరిచి,రాష్ట్రానికి,జిల్లాకు,పాఠశాలకు,మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థిని శనివాడ యామినిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది విద్యార్థులు రాణించాలని ప్రధానోపాధ్యాయులు సత్యారావు కోరారు.ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు,ప్రజా ప్రతినిధులు తమ పాఠశాలకు క్రీడా సౌకర్యాలు కల్పిస్తే రాష్ట్ర,జాతీయ స్థాయిలో పతకాలు సాధించడమ్మే లక్ష్యంగా క్రీడాకారులను తీర్చి దిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో శ్రీలేఖ నోటీసులపై విచారణ చేసి, చర్యలు తీసుకోవాలి... మీడియా స్వేచ్ఛని కాపాడాలి..

**జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నినదించిన ప్రజా, జర్నలిస్టుల సంఘాల నేతలు**



విశాఖపట్నం, ఫిబ్రవరి 17: మేజర్ న్యూస్ :



లీడర్ దినపత్రికలో ప్రచురించిన కథనాలపై పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఎడిటర్ వి. వి. రమణమూర్తికి ఆర్డీవో శ్రీలేఖ నోటీసులు జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దళిత, మహిళ, కార్మిక, వామపక్ష, మానవ, పౌర, ప్రజా, జర్నలిస్టుల సంఘాల నేతలు నిరసనలు వ్యక్తం చేశారు. తక్షణం ఆమెపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున సోమవారం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విదసం ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ బూసి వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ దళితుల భూములకు పట్టాలు ఇచ్చి రెగ్యులర్ చేయాల్సిన ప్రభుత్వాలు ల్యాండ్ పూలింగ్, ఉడా భూములని ప్రతిపాదనలు పెడుతూ మధ్యలో బ్రోకర్లను ప్రోత్సహించి ఇన్సైడ్ ట్రేడింగ్ ద్వారా దొంగ చాటుగా భూములు రాయించుకొని తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చి కేసులు పెడుతున్నారన్నారు.దళితుల భూముల సర్వేలో దళితులు లేకుండా పోలీసులను అడ్డు పెట్టుకుని ల్యాండ్ బ్రోకర్ నడిమపల్లి వెంకట రామరాజుకి ప్రభుత్వాలు భూములు అప్పజెప్పడం దుర్మార్గం అన్నారు. 2016లో ఇవే భూముల కోసం తాము పోరాటం చేస్తుంటే టీడీపీ ప్రభుత్వం పనికిమాలిన పని చేస్తోందని విజయసాయి రెడ్డి అప్పట్లో ఉపన్యాసం చేశారని గుర్తు చేశారు. 2019లో వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అదే వెంకట రామరాజుని ప్రోత్సహించారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన తప్పు సరిదిద్దుతామని చెబుతున్న టిడిపి ప్రభుత్వం, విజయసాయి రెడ్డి నేతృత్వంలో జరిగిన ముదపాక దళితుల ల్యాండ్ కుంభకోణంపై ప్రజాసంఘాలు, పత్రికలు పోరాడుతుంటే వాస్తవాలు రాసిన పత్రికకు ఆర్డీవో శ్రీలేఖ నోటీసులు ఇచ్చారని భగ్గుమన్నారు. ప్రభుత్వమే పరోక్షంగా దళితులపై చేస్తున్న దాడి అని అభివర్ణిస్తూ, వెంటనే ఆర్డీవో ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు ఎం లక్ష్మీ మాట్లాడుతూ ఆర్డీవో శ్రీలేఖ లీడర్ రమణమూర్తికి నోటీసులు పంపి మీ పత్రిక ఎందుకు మూయకూడదని పేర్కొన్నారని తెలిపారు. ముదపాక వ్యవహారంలో జరిగిన కుంభకోణం విషయం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, లోకేష్ దృష్టికి వెళ్లిందన్నారు. ఎమ్మార్వో ఆనందరావు జరిపిన వ్యవహారంపై ఆర్డీవో శ్రీలేఖ పరిశీలించకుండా క్లీన్ చిట్ ఇవ్వడంపై మండిపడ్డారు. గత కలెక్టర్, ముదపాక భూముల వ్యవహారంలో కబ్జాదారులకు సహకరిస్తున్నారని వార్తలు వచ్చాయని, ఏనాడు ఆయన శ్రీలేఖ లాగా నోటీసులు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోపణలు వచ్చిన ఎమ్మార్వో ఆనందరావును తిరిగి అక్కడ ఎమ్మార్వో గా నియమించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తూ, శ్రీలేఖపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముదపాక భూముల వ్యవహారంలో వాస్తవాలు రాసినందుకు ఆర్డీవో శ్రీలేఖ నోటీసులు పంపడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని ప్రజా సంఘాలు జర్నలిస్ట్ సంఘాలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికపై ఆర్డీవో శ్రీలేఖ చట్ట విరుద్ధంగా నోటీసులు పంపడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మీడియాపై దాడికి పాల్పడుతున్న ఆర్డీవోపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పత్రికా స్వేచ్ఛని అడ్డుకుంటున్న శ్రీలేఖను సస్పెండ్ చేసి ఆమెపై చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామమూర్తి మాట్లాడుతూ గాజువాక నాలాకి సంబంధించి ఆర్డీవో ఇలాగే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. క్రిమినల్ ప్రొసీజర్ పదం ప్రస్తుతం లేదని బిఎన్ఎస్ వాడాలని, సబ్ మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న ఆమె ఎలా ఐపీఎస్ వాడతారని ప్రశ్నించారు. ఇలా అయితే భూములు స్కాముల మీద అన్ని పత్రికల్లో వార్తలు వస్తూ ఉంటాయని, అందరికీ శ్రీలేఖ నోటీసులు పంపిస్తారా అంటూ నిలదీశారు. ఇలా అయితే మీడియా ప్రతినిధులు వాస్తవాలు రాయలేరని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు జర్నలిస్టుల యూనియన్ల నాయకులు జిల్లా కలెక్టర్ ని కలిసి శ్రీలేఖపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. విచారణ చేస్తామని, నోటీసులు వెనక్కి తీసుకోవడానికి నిర్ణయం తీసుకుంటామని వినతి పత్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరేందర ప్రసాద్ బదులిచ్చారు. ఆమె ఇటీవల వచ్చిందని, జరుగుతున్న విషయం శ్రీలేఖకు తెలియదని కలెక్టర్ చెప్పారు. వార్త రాసేముందు వివరణ తీసుకుంటే బాగుంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అయితే వివరణ విలేకరులు కోరుతున్న అధికారులు ఇవ్వడం లేదని జర్నలిస్టుల నేతలు జిల్లా కలెక్టర్ కి బదులు ఇవ్వడం గమనార్హం. కార్యక్రమంలో సీఎంఎస్ లలిత, మనభూమి సత్యనారాయణ, న్యాయవాదులు చలం, కే పద్మ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సొడదాసి సుధాకర్, ఏపీజేయు నాయకులు ఈ ఎన్ ఎస్ బాలు, ఏపీ ఎమ్ ఎఫ్ తిలక్, ఏపీడబ్ల్యూజే శ్రీనివాస్, ఏపీయూ డబ్ల్యూ జే రాష్ట్ర ప్రతినిధి సిహెచ్ బీఎల్ స్వామి, భారత నాస్తిక సమాజం వై నూకరాజు, ప్రజా గాయకులు మజ్జి దేవిశ్రీ, భీమ్సేన్ వార్ డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయుల సంఘం మాస్టర్ కిషోర్, వి ఎస్ ఆనంద్, ముదపాక బాధితుల సంఘం నాయకులు నీలాపు రమణ, ముదపాక రైతులు, అధిక సంఖ్యలో సంఘాల నేతలు, జర్నలిస్టుల యూనియన్ నాయకులు సూర్యం, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నాతవరం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



అనకాపల్లి ప్రతినిధి (నాతవరం), ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్

: క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సోమవారం నాతవరం మండలంలో పర్యటించారు. నాతవరం మండలం గాంధీ నగరం దగ్గర పత్యేక పారిశ్రామిక వాడ (ఎస్ ఈ జెడ్) ఏర్పాటు కు అనువైన భూమిని పరిశీలించారు. అందుబాటులో గల భూమి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన ప్రాంతంలోగల సరుగుడు దగ్గర గల కొత్త దద్దుగుల గ్రామం సందర్శించారు. గ్రామంలో పరిస్థితులను గూర్చి, మౌలిక సదుపాయాలు గూర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి యొక్క జీవన విధానం, ప్రజల యొక్క ఆదాయ వనరులు గూర్చి జిల్లా కలెక్టరు వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు సదుపాయం, పాఠశాల, అంగన్వాడీ సెంటరు మొదలైన వసతులు గూర్చి, వారి సమస్యలు గూర్చి స్వయంగా వాకబు చేసారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామానికి ఉపాధిహామీ పథకం క్రింద వేసిన రోడ్డు పాడయిందని గర్భిణీలు, అత్యవసర సమయంలో యిబ్బందులు పడుతున్నామని తెలిపారు. అదేవిధంగా సెల్ ఫోను సిగ్నల్ లేక పలు పనులు నిమిత్తం కొండ దిగువకు రావలసివస్తుందని కావున, గ్రామానికి రోడ్డు, సెల్ టవరు ఏర్పాటుచేయాలని గ్రామస్తులు కోరారు. తాము సాగు చేసుకుంటున్నపోడు భూములకు పట్టాలు యిప్పించాలని కోరారు. అనంతరం రీసర్వే పనులను జిల్లా కలెక్టరు పరిశీలించి, అక్కడున్న గ్యాప్ ఏరియాను సర్వే చేసి త్వరగా సర్వే రిపోర్ట్ ఇవ్వాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారి వి.వి.రమణ, నాతవరం తాహసిల్దార్ వేణుగోపాల్, నాతవరం ఎస్ఐ భీమరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికెట్లు అందించాలి

**జిల్లా ఖజానా అధికారి వి ఎల్ సుభాషిని**



అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వం నుండి పెన్షన్లు తీసుకుంటున్న ఫించన్ దారులు తమ జీవన్ ప్రమాణ్ ధృవ పత్రాలను ఫిబ్రవరి 28వ తేదీలోగా ఆన్లైన్ లో చేయాలని లేనిచో పెన్షన్ ఆగిపోతుందని జిల్లా ఖజానా అధికారిని సుభాషిని అన్నారు. సోమవారం జిల్లా ట్రెజరీ కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వ నుండి పెన్షన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరూ కూడా తప్పనిసరిగా ఫిబ్రవరి 28వ తేదీలోగా తమ జీవన్ ధ్రువపత్రాలను ఆన్లైన్ ద్వారా అందించాలని కోరుతున్నామని అన్నారు. నడవలేని స్థితిలో ఉన్న పెన్షనర్ల వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేస్తే వారే స్వయంగా వారి వారి ఇంటికి వెళ్లి జీవన్ ధ్రువపత్రాలను తీసుకుంటారని అన్నారు .వేలిముద్రలు పడని వాళ్ళు సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో అధికారులను కలిస్తే వారే స్వయంగా ధ్రువీకరణ పత్రాలను తీసుకుంటారని తెలిపారు. ఈ విషయాన్ని పెన్షనర్లు అందరూ గమనించి తమ జీవన్ ధ్రువ పత్రాలను అప్డేట్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నానని అన్నారు .వీటి విషయంలో ఎవరికైనా ఎటువంటి అనుమానాలు వున్నాను సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయాలలో సంప్రదించాలని సూచించారు.

# విలీన గ్రామాలలో ఎన్టీఆర్ ధోబికాన బల్లాల పండగకు సిద్ధం

**రజక బల్లాల పండగకు సిద్ధమవుతున్న దోబీకాన.**

**వైసీపీ ప్రభుత్వంలో నిలిచిపోయినా కూటమి ప్రభుత్వంలో పూర్వ వైభవం.**





అనకాపల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్

:మండలంలోని కొత్తూరు నర్సింగరావుపేట గ్రామంలో రజకుల ధోబికాన కొంతకాలంగా చెత్తా, చెదారంతో, పెద్దపెద్ద తుప్పులతో రజకులు తమ దోబీకాన దగ్గరికి వెళ్లడానికి ఇబ్బందిగా ఉండేది. గత వైసిపి ప్రభుత్వ హయంలో నిలిచిన బల్లాల పండుగ నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనకాపల్లి కూటమి పెద్దలు ఆదేశాల మేరకు, జీవీఎంసీ విలీన గ్రామాల రజక సంఘం అధ్యక్షుడు చుచుకొండ రమణ ఆధ్వర్యంలో మరల బల్లాల పండుకు దోబీకాన సిద్ధం అవుతుంది. జెసిబి యంత్ర సహాయంతో సోమవారం జంగిల్ క్లీనింగ్ చేసారు. జీవీఎంసీ విలీన గ్రామాల రజకులు కొత్తూరు నర్సింగరావుపేట గ్రామం రజకుల ఆచారాలను కొనసాగించేందుకు తమ ధోబికానా దగ్గర బల్లాల పండగకు సిద్ధమవుతున్నారు. జంగిల్ శుభ్రపరుచుటకు సహకరించిన, విలీన గ్రామాల నాయకులకు, అనకాపల్లి నియోజకవర్గ కూటమి నాయకులు ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా రజక సంఘ అధ్యక్షుడు చుచుకొండ రమణ కృతజ్ఞతలు తెలిపారు.

# కాశీబుగ్గ లో ఆక్రమణ దారుని దుఖాణం తొలిగింపు.

**ఆత్మహత్య చేసుకుంటానని బాధితుడు బెదిరింపు.**

**కాశీబుగ్గలో చోటుచేసుకున్న ఉద్రిక్తత.**

పలాస,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్.



కాశీబుగ్గ మూడు రోడ్లు కూడలిలో ఏళ్ల తరబడి అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న దుఖాణాన్ని మున్సిపల్,పోలీన్,రివెన్యూ, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం తొలిగించారు. దీనితో ఆక్రమణదారుడుతో పాటు కుటుంభీకులు తమ దుఖాణాన్ని తొలిగిస్తే ఆత్మహత్యకు పాల్పడతామని బెదిరింపులకు పాల్పడడంతో కాశీబుగ్గలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. దుఖాణదారునికి ప్రత్యామ్నాయంగా జీవనోపాదికి పురపాలక సంఘ పరిధిలో ఏదో ఒకచోట స్థలాన్ని కేటాయిస్తామని చెప్పి వారించడంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది.ఇదిలా ఉండగా దుఖాణదారుడు ఈ స్థలం తమ పూర్వీకులకు సంభందించిన స్థలం అని మా తాత క్రిష్ణమూర్తి పేరిట తగు ఆదారాలతో పత్రాలు ఉన్నాయని దుఖాణదారుడు వాదిస్తున్నాడు.రోడ్ల విస్తరణ పనులులో బాగంగా కాలువ ప్రాంతంలో ఇరుకుగా ఉండడంతో ఈ దుఖాణం తొలిగించడం జరిగిందని ప్రత్యామ్నాయంగా మరో చోట దుఖణం ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు బాధితుడుకు హామీ ఇచ్చారు.అనంతరం దుకాణాన్ని వేరే ప్రాంతానికి మున్సిపల్ అధికారులు తరలించారు.

# చెరువు మధ్యలో కాలువ నిర్మాణాలు జరిగితే
# ఆయకట్టు భూముల పరిస్థితి ప్రశ్నార్థకమంటూ రైతుల ఆందోళన

• తప్పే కాలువ నుంచి కూడా సాగునీరు ఆయకట్టు పొలాలకు రాదని గుత్తేదారు చెప్పడంతో రైతుల ఆగ్రహం
• అధికారులు నచ్చ చెప్పే ప్రయత్నం చేసిన వెనక్కి తగ్గని రైతులు • రైతుల ఆగ్రహంతో నిలిచిపోయిన పనులు







**పూసపాటిరేగ,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్:**
మండలంలోని కంది వలస రెవెన్యూ పరిధిలో ఉన్న ఊర చెరువులో తోటపల్లి జలాశయ ప్రధాన కాలువ పనులను రైతులు సోమవారం అడ్డుకున్నారు. ఊర చెరువు మధ్యలో నుంచి ప్రధాన కాలువ నిర్మాణాలు చేపట్టడం వలన 10 ఎకరాల వరకు పోతుండడంతో రైతుల ఆగ్రహావేశాలను వ్యక్తం చేశారు. సర్పంచ్ డీ సెట్ గణేష్, ఎంపీటీసీ సత్తిబాబు తో పాటు తెదేపా నాయకుడు వెంకటరమణ, ఊర చెరువు సంఘ అధ్యక్షులు వెంకట అప్పారావు, డైరెక్టర్లతోపాటు రైతులంతా కలిసి చేపడుతున్న కాలువ పనులు పనులను అడ్డుకున్నారు. 53 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊరి చెరువును తోటపల్లి కాలువ నిర్మాణాలకు వినియోగించడం వలన చిరు ఆయుకట్టు కింద ఉన్న రైతులు అంతా నష్టపోవాల్సి వస్తుందంటూ గుత్తేదారులతో వాగ్వాదానికి దిగారు. 200 ఎకరాలలో చెరువు ఆయకట్టు కింద ఉండడం వల్ల తమ పంట పొలాలు నీరు లేక ఎడారిగా మారే పరిస్థితి ఏర్పడుతుందంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనితో గుత్తేదారు తోటపల్లి కాలువ సహా ఇంజినీర్లకు ఫోన్ల ద్వారా తెలియజేయడంతో ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు సహా ఇంజనీర్ లో సుబ్బారావు దేవి చర్చించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రైతుల ససేమిరా అనడంతో అధికారులు కూడా మిన్నకుండిపోయారు.చెరువు మధ్యలో నుంచి ప్రధాన కాలు పనుల నిర్మాణాలు చేయడంతో పోనీ ప్రధాన కాలువ నుంచి అయినా సాగునీరు ఇస్తారా అని అధికారులను ప్రశ్నించగా అలా ఇవ్వడానికి లేదంటూ అధికారులు చెప్పడంతో ఆగ్రహంతో కట్టలు తెంచుకున్న రైతులు కాలువ కాంక్రీట్ నిర్మాణ పనులను నిలిపివేయించారు. అదేవిధంగా వాహనాల ద్వారా పనులు చేపడుతున్న యంత్రాలను కూడా రైతులు వెళ్లి అడ్డుపడ్డారు. పనులు నిలిపివేసే వరకు తాము కదిలే ప్రసక్తే లేదంటూ అధికారుల వద్ద రైతులు చెప్పడంతో చేసేదిలేక అధికారులు పనులను నిలిపివేయడంతో రైతులు శాంతించారు.

## నూజివీడు విన్నర్ విత్తనాలుపై
## గ్రెవెన్స్‌లో పిర్యాదు.!

**నకిలీ మొక్క జొన్న విత్తనాలని జె.సి కి పిర్యాదు చేసిన రైతులు.!**



**విజయనగరం/మెరకముడిదాం ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :**
మెరకముడిదాం మండలం లో నూజివీడు విన్నర్ మొక్క జొన్న నకిలీ విత్తనాల పేరుతో కల కలం బయలు దేరింది. నూజివీడు విన్నర్ ఎన్.ఎం.హెచ్ 8352 విత్తనాల వేసిన విత్తనాల తో చెల్లాపురం గ్రామ రైతులు మీసాల.వెంకటప్పల నాయుడు, మీసాల రమేష్, ఆల్తి రాము, సాసుబిల్లి స్వామి నాయుడు, రెడ్డి. రమేష్ ఆల్తి. బుచ్చినాయుడు, రెడ్డి. శ్రీరాములు మోసపోయామని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. వేసిన పంట ఏపుగా పెరిగిన అందులోని అందులో గింజలు లేవనీ ఈ విత్తనాలు వేసి ఆర్థికంగా నష్టపోయామని రైతులు ఫోటోలు చూపించి జె. సి కి మొరపెట్టుకున్నారు. రైతుల పిర్యాదు మేరకు స్పందించిన జె.సి జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ కు విచారణకు ఆదేశించినట్లు సమాచారం. నకిలీ మొక్క జొన్న పంట ఫోటోలను జిల్లా రైతు సంఘం కార్యదర్శి బుద్దరాజు. రాంబాబుతో కలిసి గ్రీవెన్స్ లో రైతులు పిర్యాదు చేసారు.

## ఆలయ అభివృద్ధికి
## అన్ని విధాల సహకరిస్తా
### - ఎమ్మెల్యే జయకృష్ణ



**పాలకొండ, ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్:**
పాలకొండలో వేంచేసి ఉన్న, పురాతనమైన శ్రీశ్రీశ్రీ సీతారామస్వామి దేవస్థానం అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ హామీ ఇచ్చారు. ఫిబ్రవరి 19వ తారీఖు నుంచి మూడు రోజులపాటు ఆలయంలో జరగనున్న ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరుతూ ఎమ్మెల్యే జయకృష్ణ గారికి ఆహ్వాన పత్రికను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణ ఆలయ విశేషాలను, ప్రతిష్టాపన మహోత్సవ వివరాలను కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శేషాచార్యులు, కొండదాడి రాజేష్, కొండపల్లి రాంబాబు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల సమ్మె కాలపు ఒప్పందం అమలు చేయాలి

**శృంగవరపుకోట, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**
అంగన్వాడీల సమ్మె కాలపు ఒప్పందం అమలు చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సిడిపిఒ ఉమాకి వినతిపత్రం అందించారు. అనంతరం సిఐటియు జిల్లాకార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మారుస్తూ జీవో ఇవ్వాలని మన రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు చిన్నపిల్లలకు అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నారని కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 40 రెండు రోజులు పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహిస్తే సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 జులైలో వేతనాలు పెంచి ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని మినిట్స్ ఇచ్చారు అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదని అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని వినతి పత్రాన్ని అందజేశామన్నారు.

## ధ్వజ స్థంభన 19 తేదీ నుంచి 21 తేదీ వరకు ప్రతిష్టోత్సవాలు

**22తేదీన అన్నప్రసాదం**
**ఉత్సవానికి ముస్తాబవుతున్న శ్రీశ్రీశ్రీ సీతరామాలయం**
**ఏడు తరాలగా చామర్తి వంశీయులు పురోహితులు**
**గర్భాలయం మహిమాన్వితం, ఆద్వితీయం..**

**పాలకొండ, ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్:**
పాలకొండ రాజుల పాలనకు ప్రతీక.. పురాతాన సీతారామస్వామి దేవాలయం.. రాజులు పాలన గతించి.. ప్రజాస్వామ్యం పాలనలోకి వచ్చేశాం. రాజులు పాలనకు పురాతాన దేవాలయాలు చిహ్నంగా నిలుస్తున్నాయి... పురాతన దేవాలయాలు దేవదాయధర్మదాయశాఖ అదీనంలో నిరాధరణకు గురవుతూ.. వైభవాన్ని కోల్పోతున్నాయి. శ్రీశ్రీశ్రీ సీతారామస్వామి దేవాలయం దాదాపు 350 సంవత్సరాలు చరిత్ర కలిగిన దేవాలయం.. ఆ దారిలోకి చేరింది.. పాలకొండ సీతారామస్వామి దేవాలయం.. 2018 సంవత్సరంలో తిత్లి తుపాన్ సందర్భాన రామాలయం ధ్వంజ స్థంభం నెలకొరిగింది. తరువాత దానిన్ని పున: ప్రతిష్టకు దేవదాయశాఖ చొరవ చూపించలేదు. స్థానిక యువత ముందుకు వచ్చి మళ్లీ ధ్వజ స్థభ పున: ప్రతిష్టకు శ్రీకారం చుట్టారు. ధ్వజ స్థంభం నిర్మాణం పూర్తి చేసి.. ఈ నెల 19 తేదీన నుంచి 21 తేదీ వరకు ధ్వజ స్థంభం ప్రతిష్టోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సహంతో శ్రీశ్రీశ్రీ సీతారామస్వామి దేవాలయానికి రాజ యోగం పడుతుందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.







**ఉత్సవానికి ముస్తాబవుతున్న దేవాలయం:**
సీతారామస్వామి దేవాలయం ధ్వజ స్థంభ ప్రతిష్టకు ముస్తాబవుతుంది. 350 ఏళ్లు కట్టడం కావడంతో ధ్వజ స్థంభంతోపాటు, మరికొన్ని మెరుగులు దిద్దారు. అలాగే కొత్తగా రంగులేయడంతో ఆకర్షణగా కనిపిస్తోంది. మరో వారం రోజుల ధ్వజ స్థంభ ప్రతిష్ట ఉన్న నేపధ్యంలో ఆలయ కమిటీ సభ్యులు, యువత ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. యువత రామ దండు మాదిరిగానే.. ఏర్పాట్లను చకచక సాగిస్తున్నారు. పాలకొండ శ్రీశ్రీశ్రీ సీతారాముడుకు పట్టాభిషేకం ఏర్పాట్లలో రామ దండు తలమునికలయ్యారు. దీంతో స్థానికులు సర్వత్ర రామ దండును అభినందిస్తున్నారు.

**మూడు రోజుల పాటు ధ్వజ స్థంభ ప్రతిష్టోత్సవాలు:**
ఈ నెల 19 తేదీ నుంచి 21 తేదీ వరకు ధ్వజ స్థంభ ప్రతిష్టోత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు సాగుతున్నాయి. 19వ తేదీన భగవత్ పుణ్యవచనం, రక్షాసూత్రధరణ, యాగశాల పూజ ఇతత్రా కార్యక్రమాలతో ఆరంభమౌతాయి. 20వ తేదీన క్షీరాధివసం, చాయాధివాసం. హెమాలు వంటి కార్యక్రమంలో రెండ్రోజులు సాయంత్రం పూట మంగళహారతులకు ఏర్పాటు చేశారు. 21వ తేదీన పూర్ణాహుతి, ముహూర్త కాలముతో యంత్ర శిఖర కలశస్థాపనలు, సాయంత్రం స్వామి వారి కళ్యాణోత్సవానికి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. 22వ తేదీన పెద్దఎత్తున అన్నప్రసాద పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

**ఏడు తరాలగా చామర్తి వంశీయులు అర్చకులు:**
పాలకొండ పురాతాన శ్రీశ్రీశ్రీ సీతారామ స్వామి దేవాలయంనకు చామర్తి వంశీయులు ఏడు తరాలగా అర్చకులగా స్వామికి పూజలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆ వంశీయులు చామర్తి శేషాచార్యులు ప్రధాన అర్చకులు కొనసాగుతున్నారు. దేవాదాయశాఖ అదీనంలో ఉన్నప్పటికీ ఆ వంశీయులు స్వామి పూజలతోపాటు, అభివృద్ధి కూడా వారు సారధ్యంలో కొనసాగుతుంది. తిత్లి తుఫాన్‌లో ఆలయం ధ్వజ స్థంభం నెలకొరిగింది. దేవదాయశాఖ నుంచి ఎటువంటి చొరవ కనిపించకపోవడంతో చామర్తి రాంబాబు ఆచార్యులు ప్రధాన అర్చకులగా ధ్వజ స్థంభం ఏర్పాటునకు నడుం బిగించారు. ఆయన కాలం చెల్లటంతో ప్రస్తుత ప్రధాన అర్చకులు చామర్తి శేషాచార్యులు ఆ బాధ్యతలను తీసుకుని ధ్వజ స్థంభ ప్రతిష్టోత్సవాలకు సారధ్యం వహిస్తున్నారు.

**గర్భాలయం మహిమాన్వితం, ఆద్వితీయం..**
శ్రీశ్రీశ్రీ సీతారామ స్వామి పురాతాన దేవాలయం మహిమాన్వితం, అద్వితీయం. ఆలయ ప్రాంగణంలో స్వామి నామస్మరణతో అడుగు పెట్టగానే అద్వితీయం అనిపిస్తోంది. స్వామి వారి గర్భాలయం దగ్గరకు చేరుకుని సరికి వాతావరణం అంతా స్వామి అదీనంలో ఉన్నట్టు అనిపిస్తోంది. పూర్వీకులు శాస్త్రీయ పద్దతి, స్వామి మహిమ తెలియదు కాని.. తీవ్రమైన ఎండతో గర్భాలయంలోకి వెళితే.. చల్లగా.. చల్లనిచలి కాలంలో గర్భాలయంలో అడుగు పెట్టగానే.. శరీరానికి తగినంత వెచ్చగా అనిపిస్తోంది... అంతే కాదు.. వర్షాకాలంలో దేవాలయం చాలాసార్లు నీటి మునిగినప్పటికీ గర్భాలయంలో ఇదే మహిమాన్వితం దర్శనమిస్తుందని భక్తులు విశ్వాసం.. ఇదే మరి భారతీయులు శాస్త్రీయం.. సనాతన సూత్రం.. ద్వైవత్వమని ఏ విధంగా చెప్పుకున్న ఒక్కటే.. దేవుని మహిములు.

## కాలువలో పేరుకు పోయిన సిల్ట్‌ను తొలగింపు
### -సర్పంచ్ ప్రతినిధి అప్పలనాయుడు



**బొబ్బిలిరూరల్, ఫిబ్రవరి17:మేజర్ న్యూస్:**
మండలంలోని పెంట గ్రామంలో సోమవారం కాలువలో పేరుకు పోయిన సిల్ట్ ను కూలీలు ద్వారా తొలగించడం జరిగిందని సర్పంచ్ ప్రతినిధి బొమ్మి అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి వీధి లో కాలువలో పేరుకు పోయిన సిల్ట్ ను తొలగించడం జరుగుతుందని చెప్పారు. అలాగే తొలగించిన సిల్ట్ ను ఎప్పటికప్పుడు ట్రాక్టర్ ద్వారా తరలింపుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీంద్ర, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రెడ్డి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**
తెలుగుదేశం పార్టీ , ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయులు ఎన్నికల ముందు అంగన్వాడీ వర్కుర్లుకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. సుధ అన్నారు. సోమవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్సు, హెల్పర్స్‌తో కలిసి ధర్నా నిర్వహించి ప్రాజెక్టు సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీలకు నెలకు రూ. 26వేలు కనీస వేతనం అందించి గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సంటర్లును మెయిన్ సెంటర్లుగా మార్చుతూ జీవో విడుదల చేయాలని, ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అముల చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు రూ. 20వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ పలు డిమాండ్లుతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు పి. సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.



### గ్రామాలు అభివృద్ధి ఎస్‌హెచ్‌జిలదే
## కీలక పాత్ర

**సీతంపేట ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్**
జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ ఎల్.ఎన్.వి శ్రీధర్ రాజా సోమవారం సీతంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు.



కార్యాలయంలో సిబ్బంది యొక్క పనితీరుని సమీక్షించారు. కార్యాలయంలో రికార్డు నిర్వహణ పై తగు సూచనలు అందించారు.మండల ప్రజా పరిషత్తు కార్యాలయము ఆవరణలో బాదం మొక్కను నాటారు.వై టి సి సీతంపేటలో జరుగుతున్న పెస చట్టంపై శిక్షణా కార్యక్రమంలో పాల్గొని గ్రామాల అభివృద్ధి చెందడంలో ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు యొక్క పాత్ర, పీసా గ్రామసభల్లో భాగస్వామ్యం గురించి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎస్ ఐ ఆర్ డి పర్యవేక్షకులు హనుమంతరావు , శ్రీకాకుళం డి పి ఆర్ సి నుంచి లోకనాథం ఎంపిడిఓ గీతాంజలి ,శిక్షణ కార్యక్రమం ట్రేనర్స్ పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారి ఎన్ మాసా గారు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
### జాయింట్ కలెక్టర్ శోభిక



**పాలకొండ, ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్:**
ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,రీ సర్వే కార్యక్రమం పక్కాగా జరగాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక అధికారులను ఆదేశించారు. సోమవారం సీతంపేట, పాలకొండ మండలాలోని తహసీల్దారు కార్యాలయాలను పాలకొండ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి సంబంధించిన రికార్డులను భద్రపరిచే విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సూచించారు. రీ సర్వేలో ఎటువంటి అవకతవకలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రికార్డులను, కంప్యూటర్ గదులను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై తహశీల్దార్‌లతో చర్చించారు. చౌక్ డిపోలకు సక్రమంగా బియ్యాన్ని సరఫరా చేయాలని స్టాక్ పాయింట్ అధికారిని జెసి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీతంపేట, పాలకొండ తాహసీల్దార్లు బాలమురళీకృష్ణ, అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకే క్రాస్ ప్రోగ్రాం
### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ




**బాడంగి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**
మండలంలోని 25 పంచాయితీల్లో నా నీటి ఎద్దడి లేకుండా నివారించడానికి క్రాస్ ప్రోగ్రామ్ ను ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆయన జెండా ఊపి క్రాస్ ప్రోగ్రాం వాహనమును ప్రారంభించారు ముందుగా తొలి రోజు డొంకిని వలస లక్ష్మీపురం గ్రామాల్లో క్రాస్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా ఉండడం కోసం క్రాస్ ప్రోగ్రాం ను ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఈ కార్యక్రమము విజయవంతంగా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు దానికి ప్రజా ప్రతినిధులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు మండలంలోని అన్ని గ్రామాల్లోనా ఉన్నటువంటి చేతిపంపులను పరిశీలించి రిపేర్లు ఉన్న వాటి అన్నిటిని కూడా మరమ్మత్తులు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకు ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శేఖర రావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**
మార్చిలో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులంతా బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి ఎల్వీ ప్రతాప్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు నిర్వహించిన స్టడీ అవర్‌ను ఆయన పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బీరు గోవిందరావు, ఉపాధ్యా యులు సామ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

## గ్రాట్యుటీ అమలుచెయ్యాలి.. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి... కె.సుబ్బరావమ్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





విశాఖపట్నం, ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్:
అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ రోజు జివియంసి గాంధీ విగ్రహం వద్ద ఎపి అంగన్ వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా ఎపి అంగన్ వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కా? కె.సుబ్బరావమ్మ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తుమన్నారు.
అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్‌వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామన్నారు. సమ్మె ముగింపు సందర్భంగా అంగన్‌వాడీలకు 2024 జూల్కెలో వేతనాలు పెంచుతామని ఒప్పందం చేసుకున్నారు. ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదు. కావున ఈ క్రింది కోర్కెలు పరిష్కారం చేయాలని కోరుతూ ఫిబ్రవరి 17వ ఈ రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల నిరసనలు తెలియజేస్తున్నాము. బడ్జెట్ సమావేశాలు సందర్భంగా మన సమస్యలు పై ప్రభుత్వం స్పందించాలి. లేకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త మరో పోరాటానికి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సిద్దం కావాలని పిలుపు నిచ్చారు.
కోర్కెలు :1) అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/%-%లు ఇవ్వాలి. గ్రాట్యూటీ అమలుచెయ్యాలి.2) రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలి.3) హెల్పర్ల ప్రమోషన్లకు నిర్ధిష్టమైన గైడ్‌లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలి.4) సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలి. సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలి.5) సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20 వేలు, వారి కుటుంబంలో ఒకరికిఉద్యోగం ఇవ్వాలి. సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలుచేయాలి.6)పెండిరగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలి. అన్నియాప్లు కలిపిఒకేయాప్ మార్పుచేయాలి.7)పెండిరగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలి.8)మెనూచార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరాచెయ్యాలి.వేతనంతోకూడిన మెడికల్ లీవ్ కనీసం 3నెలలు ఇవ్వాలి.9)ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. 5 సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీసెంటర్లో ఉండాలని జీవోఇవ్వాలి. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటలక్ష్మి, ఎల్.దేవి, అర్బన్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు నూకరత్నం, కృషారాణి, జిల్లా కోశాధికారి పద్మ, ఉపాధ్యక్షులు శోభారాణి, నాగేశ్వరి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, కార్యదర్శి జి.అప్పలరాజు మరియు పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎల్ కోట, ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్:
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను బోధిస్తున్న డిగ్రీ అతిథి అధ్యాపకులకు(గెస్ట్ లెక్చరర్స్) ఉద్యోగ భద్రత కల్పించాలని, కూటమి ప్రభుత్వం తరఫున మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ కిత్తన్నపేట గ్రామానికి చెందిన, స్టేట్ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల అసోసియేషన్ నాయకుడు కిలారి అప్పలరాజు విశాఖపట్నంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు.



రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాల విషయంలో అతిథి అధ్యాపకులు చాలా తక్కువ స్థాయిలో వేతనాలు పొందుతున్నారని విన్నవించారు. గంటల లెక్కన కాకుండా నెలవారీగా ప్రభుత్వం 12 నెలల కన్సాలిడేటెడ్ జీతం ఇచ్చే విధంగా, రెగ్యులర్ అధ్యాపకుల బదిలీలు జరిగినప్పుడు పోస్ట్ ఖాళీగా ఉన్న డిగ్రీ కళాశాలకు అతిథి అధ్యాపకులను బదిలీ చేసేలా విద్యాశాఖ తరపున జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం ఏప్రిల్ 22వ తారీఖున శృంగవరపుకోట సిరికి రిసార్ట్స్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసినప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మినిమం టైమ్ స్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ కు గుర్తు చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించేలాగ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారని అధ్యాపక సంఘం స్టేట్ నాయకుడు అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు, అధ్యాపకులు, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# పత్రిక వ్యవస్థపై తమకు ఎనలేని గౌరవం ఉంది

## - తాను ఇంటి దగ్గర లేని సమయంలో ఆడవారితో అసభ్యంగా ప్రవర్తించాడు
## - నాయకులతోపాటు , వ్యాపారులను , ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు - నెల నెల మామూలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు

మక్కువ , ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:-
తనకు పత్రిక విలేకరులన్న , వ్యవస్థ అన్న ఎంతో గౌరవం. తనపై , తాను దాడి చేశానన్న ఆరోపణలు చేస్తున్న సదరు విలేకరి నేను లేని సమయంలో మా ఇంటికి వెళ్లి మా ఆడవాళ్ళ పట్ల అసభ్యంగా ప్రవర్తించారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు తెలిపారు. మక్కువ ప్రజాశక్తి పత్రిక విలేఖరి పై తను దాడి చేసినట్టు వచ్చిన ఆరోపణలపై సోమవారం నాడు తమ స్వగృహం లో ఆ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు పత్రిక వ్యవస్థ అన్న , విలేఖర్లు అన్నా ఎంతో గౌరవం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అంకితభావంతో పనిచేస్తున్న విలేకరులకు నేను ఎంతో గౌరవం ఇస్తానని ఆయన వివరించారు. కానీ ప్రజాశక్తి విలేఖరిగా పనిచేస్తున్న మల్యాడ రామారావు గడిచిన ఎనిమిదేళ్ళ గా మండలంలో తెలుగుదేశం నాయకులతో పాటు , వ్యాపారులను , ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రలోభలకు గురి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు.



ఇదే క్రమంలో తాను ఇంటిదగ్గర లేనన్న అక్కసుతో మా ఇంటి దగ్గరికి వచ్చి మా ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించాలని ఆయన ఆరోపించారు. సదరు విలేఖరి కి తాను 15 వేల రూపాయలు యాడ్ కూడా ఇవ్వడం జరిగింది. సదరు డబ్బులు పూర్తిగా చెల్లించినప్పటికీ , తమకు విలేఖరిగా ఆదనంగా మరో 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని ఆయన ఆరోపించారు. ఇవ్వని పక్షంలో మీరు చేపడుతున్న అభివృద్ధి పనులు పై దురద జలుతానని , చేస్తానని బెదిరించారని టిడిపి నాయకులు గుళ్ల వేణుగోపాలనాయుడు ఆరోపించారు. కనీసం ఐదు వేల రూపాయలు కూడా విలువ చేయని యాడ్ కి నేను 15000 రూపాయలు చెల్లించినప్పటికీ , అదనంగా మరికొంత డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో పాటు నెల నెలా మామూలు ఇవ్వాలని , లేనిపక్షంలో మీరు చేసే పనులపై బురదజల్లడంతో పాటు బిల్లులు కాకుండా చేస్తానని సదరు విలేకరు అన్నారని ఆరోపించారు. అంతేకాకుండా మంత్రివర్యులు బాధ్యతలు చేపట్టిన గుమ్మడి సంధ్యారాణి తమకు ఇంతవరకు కబురు చేయలేదని అధికారి విధంగా సదరు విలేకరీ వ్యవహరించడంతో తాను , ఈ విధంగా వ్యవహరించాల్సి వచ్చిందని ఆయన వివరణ ఇచ్చారు. నేను విలేకరు వ్యవస్థని కించపరచలేదు. సదర విలేకరి పై ఏ విధమైన దాడి చేయలేదు. ఆయనకు చెల్లించాల్సిన 15 వేల రూపాయలు డబ్బులు కూడా ఫోన్పే ద్వారా చెల్లించానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల అనేకమంది తెలుగుదేశం పార్టీని నాయకులు కార్యకర్తలు సదరు విలేకరులు తీరుపై అనేక ఆరోపణ చేశారు.

# ఎమ్మెల్సీ అబ్యార్థి రఘువర్మను గెలిపించండి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:
నిత్యం ఉపాధ్యాయులతో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల పట్ల శాసన మండలిలో చర్చిస్తూ, ఉపాధ్యాయ పోరాటాలులో పాలొంటున్న మన ఎమ్మెల్సీ అబ్యార్థి పాకలపాటి రఘువర్మను గెలిపించాలని ఏపీడీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి. అనిల్ కుమార్ అన్నారు. ఆయన తన బృందంలో కలిసి సోమవారం మండలంలోగల అన్ని ఉన్నత పాఠశాలలను, కెజీబీవీ పాఠశాలను వారు పర్యటించి రఘువర్మను గెలిపించుకుందామని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీటీఎఫ్ అద్యక్ష, కార్యదర్శులు రమేష్‌బాబు, మురళీధర్, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. నీలమోహన్, సీనియర్ కార్యకర్త ఎం. వేణు, హెచ్.ఎల్. నాయుడులు పాల్గొన్నారు.

# విధివిధానాలు,బాధ్యతలపై పెసా కమిటీలకు శిక్షణ



అరకులోయ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:
ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధి విధానాలు,బాధ్యతలు, పరిపాలనాపరమైన అంశాలపై పెసా కమిటీలకు శిక్షణా తరగతులు నిర్వహించారు.స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బొండం పంచాయతీ పెసా కమిటీలకు,బస్కీ పంచాయితీ పెసా కమిటీలకు స్థానిక మండల మహిళా సమైక్య భవనంలో సోమవారం శిక్షణా తరగతులు నిర్వహించి కమిటీల ఉపాధ్యక్షులు,కార్యదర్శులలో ఉత్సాహాన్ని నింపారు.పెసా కమిటీల సభ్యులతోపాటు పంచాయతీల సర్పంచులు, ఎంపిటీసీలు,జెడ్పిటిసి,ఎంపీపీలను సైతం శిక్షణా తరగతులకు హాజరుకావాల్సిందిగా అధికారులు ఆహ్వానం పలకడంతో వారంతా శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విధివిధానాలపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎ. లవరాజు మాట్లాడుతూ మండల పరిధి లోని పెసా కమిటీలకు విడతల వారీగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నా మన్నారు.బ్యాచ్ల వారీగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పెసా కమిటీల కార్యదర్శులు,ఉపాధ్యక్షులు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. బొండం క్లస్టర్ పెసా కమిటీ ఉపాధ్యక్షుడు,గిరిజన న్యాయవాది సుంకరి.ఆనంద్ మాట్లాడుతూ గిరిజన అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని పెసా కమిటీల ఉపాధ్యక్షులు,కార్యదర్శులు సమన్వయంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఇటువంటి శిక్షణా తరగతులు పెసా కమిటీల సభ్యులకు బాధ్యతలను పెంచుతాయని, అదేవిధంగా గ్రామాభివృద్ధికి దోహదపడతాయన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బొండం,బస్కీ పంచాయతీల సర్పంచులు దురియా.భాస్కర రావు,పాడి రమేష్, బొండం గ్రామ పంచాయతీ కార్యదర్శి జోగిరాజు, బొండం,రేగ,కొత్తవలస పెసా కమిటీల కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యనిర్వాహక సభ్యులు బి.శైలజ,కె.అప్పన్న, సత్యరావు,బుజ్జి బాబు,డొంబు,గిరిజన ప్రజా ప్రతినిధులు,డ్వాక్రా సంఘాల సభ్యులు,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 14వ వార్షికోత్సవ కళ్యాణ మహొత్సవాలు

టెక్కలి, ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్:
మండలంలో స్థానిక ఎన్టీఆర్ కాలనీ తొలుసూరుపల్లి రహదారిలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి 14వ వార్షికోత్సవ కళ్యాణ మహొత్సవాలు సోమవారం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుండి ఉమారామలింగేశ్వర స్వామి విగ్రహానికి విశేష పూజలు, పంచామృత సాహిత అభిషేకములు, 11 మంది దంపతులచే మహా రుద్రాభిషేకం, హెూమం వేదమంత్రాలతో పండితులుతో ఘనంగా జరిగాయి. మధ్యాహ్నం మహా అన్నదానం కార్యక్రమానికి చుట్టుపక్కల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారు తీర్థప్రసాదాలు స్వీకరించుకున్నారు. సాయంత్రం 6 గంటల నుండి శివుడు పార్వతి విగ్రహాలకు వార్షికోత్సవ కళ్యాణం పండగ వాతావరణంలో జరిపారు. అనంతరం స్వామి వారిని తిరివిధిలో కూర్చోబెట్టి అర్చకులు పి కాశిబాబు ఆధ్వర్యంలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గజరాయుని వలస సచివాలయంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్

## ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

బాడంగి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ వార్డు సచివాలయ శాఖ నేటి నుండి అనగా మంగళవారం నుండి శుక్రవారం వరకు విజయనగరం జిల్లాలో 80 గ్రామ వార్డు సచివాలయాలలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్లు నిర్వహిస్తున్నారు అని దానిలో భాగంగా బాడంగి మండలంలోని గజరాయిని వలస గ్రామ సచివాలయంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారుఈ డ్రైవ్ లో ముఖ్యంగా అందించే సేవలు లోకొత్తగా జన్మించిన శిశువుల న్యూ ఆధార్ ఎన్రోల్మెంట్, 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్యలో జరగవలసిన మాండేటరీ బయోమెట్రిక్ 1 అదేవిధంగా16 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపల జరగాల్సిన మాండేటరీ బయోమెట్రిక్ 2ఈ రెండు రకాల బయోమెట్రిక్ అప్డేట్ చేసుకుంటేనే విద్యార్థులకు నీట్ మరియు జేఈఈ పరీక్షల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లగలరు, అని ఆయన అన్నారు ఆధార్ మొబైల్ నెంబర్ అప్డేట్,ఆధార్ అడ్రస్ లో మార్పులు చేర్పులు,ప్రతి పది సంవత్సరాలకి ప్రతి ఒక్క సిటిజెన్ కూడా చేసుకోవలసిన ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్మొదలుకుని సర్వీసులు అందజేయబడతాయని ఆయన అన్నారు సర్వీసులు అందజేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం గమనించిన గ్రామ వార్డు సచివాలయ జిల్లా కోఆర్డినేటర్ వారిని (9030546667/9154409480) సంప్రదించాల్సిందిగా తెలియజేసారు.

# సర్వేలన్నింటిలో బాడంగి మండలం ప్రథమ స్థానం

బాడంగి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:
హౌస్ హెూల్డ్ జియో కోఆర్డినేట్స్ ,మిస్సింగ్ సిటిజెన్, చిల్డ్రన్ ఆధార్ వంటి సర్వేల్లో జిల్లాలోని బాడంగి మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు



అదేవిధంగా స్కూల్ ఇన్స్పెక్షన్, స్కూల్ విసిట్లలో 6 వ స్థానం లో నిలించింది అని ఆయన తెలిపారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, మండలం లోని ప్రజా ప్రతినిధులు ప్రజలు సహాయ సహకారాలతో బాడంగి మండలం జిల్లాలోని అన్ని సర్వేల్లోనా ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన అన్నారు పలువురు ప్రజా ప్రతిని ధులు నాయకులు అధికారులు మాత్రం ఎంపీడీవో రామకృష్ణ నిరంతరం ప్రజలు ప్రజా ప్రతినిధులు ఉద్యోగులతో సమన్వయంతో ఉంటూ ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాల నిర్వహించి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చడం వల్లనే బాడంగి మండలం జిల్లాకే ఆదర్శంగా నిలబడిందని వారు కొనియాడారు.

# మేమేం పాపం చేశాం... మా భూమి మాకు ఇప్పించండి

- వృద్ధులు కాళ్లు అరిగేలా తిరిగిన కనికారం లేదా
- యాళ్ల తరబడి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు
- రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యమే వృద్ధులకు శాపం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :
మండలంలో సామాన్య ప్రజలు, వృద్ధులు తమ సమస్యల పరిష్కారానికి ఏళ్ళ తరబడి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నారు. గ్రామ స్థాయిలో పరిష్కారానికి నోచుకుపోవడంతో చివరికి మండల, జిల్లా కార్యాలయాలకు చేరుకొని ప్రతి సోమవారం ప్రభుత్వం నిర్వహించే స్పందన, మీకోసం, పిజిఆర్ఎస్ వంటి కార్యక్రమాలలో అర్జీలు మరోసారి సమర్పిస్తున్నారు , అయినా ప్రతిఫలం ఉండటం లేదు. తమకు న్యాయం చేయాలని వృద్ధులు వ్యయప్రయాసాలకు గురవుతున్నారు. చిన్న పాటి సమస్యల సైతం పరిష్కారానికి నోచుకోవడం లేదు. సోమవారం తహసిల్దార్ కార్యాలయానికి రావడం అర్జీ సమర్పించి తమ సమస్యను వివరించి తిరిగి వెళ్లడం ప్రోహసనంగా మారుతోంది. చిన్న తుంగాం గ్రామానికి చెందిన సేనాపతి చక్రధర్ రావు, రాజేశ్వరి దంపతులు తమ భూమి తమకు ఇప్పించాలంటూ ఫిర్యాదు చేసేందుకు సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి అధికారుల కోసం వేచియున్నారు. 11 కావస్తున్న సంబంధిత అధికారులు రాకపోవడంతో వృద్ధులు నిరీక్షిస్తున్నారు. ఇంతలో మీడియా బృందం వారిని పలకరించే ప్రయత్నం చేసింది. దీంతో సేనాపతి చక్రధర్ రావు రాజేశ్వరి మాట్లాడుతూ ఏళ్ల తరబడి మా భూమి కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ విఆర్ఓ, ఎంఆర్ఓ ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా తమ సమస్యగానే మిగిలింది తప్ప పరిష్కారం కాలేదని ఆవేదన



వ్యక్తం చేశారు. తమకు ఖాతా నెంబర్ 282, సర్వే నెంబరు 55-1 లో 0.63 సెంట్లు, 60-14 లో 0.12 సెంట్లు మొత్తం 75 సెంట్లు భూమి ఉన్నప్పటికీ రెవెన్యూ రికార్డులలో 0.30 సెంట్లు భూమి మాత్రమే చూపిస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుండి ఫిర్యాదులు చేసిన, అధికారుల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగిన కనికరం లేదని తమ గోడును విన్నవించారు. స్పందన, మీకోసం, పీజీ ఆర్ఎస్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలలో ఫిర్యాదులు చేసిన ప్రతిఫలం లేదని, మ్యుటేషన్ పెట్టుకోవాలని, రీ సర్వే జరిగినంత వరకు వేచి చూడాలని రెవెన్యూ సిబ్బంది సలహాలు ఇస్తున్నారే తప్ప, అర్జీ పరిష్కరించడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భూమి తమకు ఇప్పించాలంటూ వృద్ధులు కోరారు.